స్థాపితం 1925 రిజిస్టర్డు నెం. A —92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 6 : : హైదరాబాద్, శుక్రవారం 6-1-1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

ప్రభుత్వ పరిశ్రమల్లో ప్రజలకుకూడా వాటాలు

న్యూఢిల్లీ, జనవరి 5: ప్రభుత్వము ఏర్పాటుచేసే పరిశ్రమల్లో మైనార్టీ వాటాలు ప్రజలకు ఉండేట్లు చూడాలని ప్లానింగ్ కమిషన్ యిప్పుడు నిర్ణయించినట్లు తెలుస్తున్నది ఈ ప్రతిపాదన కేంద్ర మంత్రి మండలి ఆమోదానికి పంపుతారు. ప్రజలకు మొదట్లో 25 శాతంవరకూ వాటాల నివ్వడము కొన్ని నిర్ణీత పరిశ్రమల్లో అమలుపరిచి చూడాలని కూడా ప్లానింగ్ కమిషన్ భావించింది. ఇప్పటికే లాభాలు గడిస్తున్న ప్రభుత్వ పరిశ్రమల్లోనే యీ ప్రయోగము సాగుతుంది.

సర్దార్‌నగర్‌లో భోజన సదుపాయాల వార్తలు

సర్దార్‌నగర్, జనవరి 5: ఈవేళ సర్దార్‌నగర్‌లో ఏర్పాటైన భోజనాలయములో 7 వేల మంది ఒక్కసారి భోజనము చేశారు. ఒక్క పంక్తిలో 10 వేల మందికి వడ్డించేందుకు కే కాక 20 వేల మందికి భోజన సదుపాయము కల్పించే ఏర్పాట్లు ఇక్కడ జరిగాయి. భోజనాలయమే కాక చవుక ఆహార స్టాళ్లు అమ్మే క్యాంటీన్లు మరో 40 వరకూ గుజరాత్ మహిళాసంస్థలు నడుపుతున్నాయి. చపాతీలే కాకుండా కూరలు ఊరగాయలు, కారము, తియ్య పెరుగుకూడా కోరినవారికి సప్లయి చేయబడుతున్నది

ప్రజల్ని పాతగాడినుండి తప్పించనిదే దేశానికి ప్రగతిలేదు

ఇందుకై కాంగ్రెసువారు రానున్న ఎన్నికల్ని వినియోగించుకోవాలి

విషయ నిర్ణయ సభలో శ్రీ నెహ్రూ ఉద్బోధ

ప్లానింగ్, జాతీయైక్యత, పంచాయత్‌రాజ్ తీర్మానాల ఆమోదం

సర్దార్‌నగర్, జనవరి 5

"భారతీయ సమాజాన్ని శృంఖలాబద్ధము చేసిన పురాతన సంప్రదాయ భావాలను ధిక్కరించి నడవకపోతే మనదేశము ఏరంగములోనూ పురోగమించలేదు. మానసికముగా ఏర్పడిన గాడి నుండి బయటపడేందుకు 40కోట్ల ప్రజలకూ సాయపడి వారినివిజ్ఞానవంతుల్ని చేసి తామూ అనుభవము గడించడానికి రానున్న ఎన్నికల్ని కాంగ్రెసువారు వినియోగించుకోవాలి." అని భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీరాత్రి కాంగ్రెసు విషయ నిర్ణయసభ ప్రత్యేక సమావేశములో ప్రసంగిస్తూ ఉద్బోధించారు.

కాంగ్రెసు విషయనిర్ణయ సభ ఉదయం, సాయంత్రం 8 గంటల పాటు సమావేశమై ప్లానింగ్, జాతీయైక్యత, పంచాయత్‌రాజ్ తీర్మానాలను ఆమోదించింది. ఎన్నికల ప్రణాళిక తీర్మానపరిశీలనకై యీ రాత్రి ప్రత్యేక సమావేశం జరిపింది.

విషయ నిర్ణయసభ నేడామోదించిన మూడు తీర్మానాల సందర్భంగా జరిగిన చర్చలలో ప్రధానమైన ధోరణి జాతీయ సమైక్యతా సమగ్రతల పరిపోషణకయి కృషిచేయాలన్నదే. కుల మత వర్గ భాషా ప్రాంతీయ పరిధులపై పెచ్చురేగే ప్రత్యేకతా ధోరణులను నిరోధించాలనీ సామ్య వా దార్థిక వ్యవస్థ ఆధారంగా నవభారత నిర్మాణం జరగాలనీ కూడా సభ్యులు తమ చర్చలలో అభిప్రాయాలు వెల్లడించారు.

భారత ప్రధాని శ్రీ నెహ్రూ యీ రాత్రి ఎన్నికల ప్రణాళిక తీర్మానంపై గంటసేపు ప్రసంగించారు. దారిద్ర్యం, కులతత్వం, మత తత్వం, భాషావివాదం - ఇవన్నీ భారతదేశంలోని వెనుకబడిన తరానికి నిదర్శనాలన్నారు భారత సమాజాన్ని నవీన యుగానుగుణంగా అధునాతనస్థాయికి తీసుకువస్తే యీ అవగుణాలన్నీ తొలగిపోగలవని శ్రీ నెహ్రూ అన్నారు. ఎన్నికల్లో గెలవడం, ఓడడం ముఖ్యవిషయం కాదు. ప్రజల మనస్సుల్ని పాతధోరణులనుండి మళ్ళించి కొత్త లక్ష్యం వైపునకు త్రిప్పడము యీనాడు అత్యవసరం అని ఆయన కాంగ్రెసు కార్యకర్తల నుద్దేశించి పేర్కొన్నారు.

1962 ఎన్నికలలో కాంగ్రెస్ ప్రచారవ్యవస్థకు సంపూర్ణాధిపతిగా కేంద్ర వాణిజ్య పరిశ్రమల మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి వ్యవహరించ గలరని తెలుస్తున్నది. విషయ నిర్ణయసభలో ఎన్నికల ప్రణాళిక తీర్మానాన్ని ఆయనే ప్రవేశపెట్టారు. దేశంలో కొత్తసమాజ వ్యవస్థను కాంగ్రెస్ ప్రవేశపెట్టదలిచిందనీ ఆవ్యవస్థలో ధనస్వామికత ఉండదనీ ప్రస్తుత వ్యత్యాసాలన్నీ తొలగింపబడుతాయనీ శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి అన్నారు.

తీర్మానాన్ని బలపరుస్తూ ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరేకృష్ణమెహతాబ్ ఎన్నికల ప్రణాళికను కాంగ్రెస్ వారంతా జాగ్రత్తగా అవగాహన చేసుకొని ప్రజలకు వివరించాలన్నారు దేశంలో ఎంతో ప్రగతిసాధించబడింది. కాంగ్రెస్‌వారు తమలోతాము విమర్శించుకోడంమాని దేశంలో జరిగిన ప్రగతిని ప్రజలకు తెలియజెప్పడానికి పూనికవహిస్తే విజయవంతులు కాగలరన్నారు.

జాతీయైక్యత తీర్మానం

అంతకుపూర్వం సమావేశంలో జాతీయైక్యతా తీర్మానాన్ని బలపరుస్తూ కేంద్రార్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయి అనుమానాలు భయాలు తొలగి పోవడానికిగాను మెజార్టీ ప్రజలు మైనార్టీలవారిపట్ల ఔదార్యంతో చూడాలని కోరారు. మైనార్టీవర్గాల వారి నిజమైన కష్టనష్టాలన్నిటిని తొలగించడంతో పాటు తామేకో అన్యాయాలకు గురౌతున్నామని వారిలో ఉండే అపోహ జనితమైన భావాల్ని ప్రత్యేకతా వాదాల్ని కూడా తొలగించడానికి కాంగ్రెసు కార్యకర్తలు పూనుకోవాలని శ్రీ మురార్జీ కోరారు

కాంగ్రెసు వాదులలో ఐక్యతను ఉద్బోధిస్తూ శ్రీ మురార్జీ కాంగ్రెసు వారిలో ఐక్యతవల్ల దేశ ప్రజలలో కూడా ఐక్యత సాధింప బడగల ప్రభావం ఉంటుందన్నారు.

ప్లానింగ్‌పై తీర్మానం

ప్లానింగ్‌ను గురించిన తీర్మానముపై చర్చలో పాల్గొంటూ శ్రీయు. ఎన్ ఢేబర్ దేశములో సాధించబడిన ప్రగతిని చూసి ధీమాపడనక్కరలేదనీ యీ ప్రగతి చాలమందకొడితనంతో కూడి ఉన్నదనీ సాధించిన దానికన్న సాధించవలసిందింకా ఎంతో ఉన్నదనీ హెచ్చరించారు. కాంగ్రెసువారు తమ విభేదాల్ని మానివేసి దేశంలో ఆర్థిక కార్యక్రమాలను అమలు జరపడానికి తగు వాతావరణం కల్పించాలన్నారు. ఈ ఆర్థిక ప్రగతిపథంలో వర్షాభావ లాభాలు రాష్ట్రీయ, భాషాభిమానాలు ఆటంకాలుగా నిలువనీయరాదని శ్రీ ఢేబర్ ఉద్బోధించారు.

కాంగ్రెసులో కొన్నాళ్లు గుమాస్తాగా పనిచేశాను

ప్రధాని నెహ్రూ ప్రస్తావన

సర్దార్‌నగర్, జన 5

భారతప్రధాని శ్రీ నెహ్రూ యీవేళ కాంగ్రెసు విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ తాను కొన్నాళ్ళు కాంగ్రెసులో కేవలం గుమాస్తాగా పనిచేశానన్నారు. అప్పుడు తాను తీర్మానాలు, ఎన్నికల ప్రణాళికలూ కాపీచేస్తూ ఉండేవాడిననీ వాటిని కార్యవర్గం, ఎ.ఐ.సి.సి. మార్పులు చేసి ఆమోదిస్తుండేవనీ పేర్కొంటూ శ్రీ నెహ్రూ ఆ విధముగా ఆలోచిస్తే 1936 నుండి కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలన్నీ తాను తయారు చేసినవిగానే పేర్కొనడము ఒక దృష్ట్యా సబబే అన్నారు. అంతకుమునుపు శ్రీ హరేకృష్ణ మెహతాబ్ కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలన్నీ శ్రీ నెహ్రూ తయారు చేసినవేనని ప్రస్తావించి ఉన్నారు.

బాలల ర్యాలీలో నెహ్రూ

భావనగర్, జన 5

ఈఉదయం ఇక్కడి హోంగార్డు మైదానంలో జరిగిన బాలల ర్యాలీలో ప్రధాని శ్రీ నెహ్రూ పాల్గొన్నప్పుడు "చాచా నెహ్రూ జిందాబాద్" అనే నినాదాలతో దాదాపు 10 వేలమంది బాలలు ఆయనకు స్వాగతం చెప్పారు. శ్రీ నెహ్రూ బాలలమధ్య తిరుగుతూ వారికి గులాబి పుష్పాలు, ఇతర మాలలు ఇస్తూ బుజ్జగించారు. కొట్లాటలు, కలహాలు మాని ఐక్యంగా మెలగండని ఆయనపిల్లలను కోరారు. సభావేదిక నుండి ఆయన 4,5 నిమిషాలు ఉపన్యసించారు.

ఇండియా సాయంతో సమస్తాఫ్రికా విముక్తి

విషయ నిర్ణయ సభలో ప్రసంగిస్తూ కెన్యా నాయకుడు టాంబోయా అభ్యర్థన

సర్దార్‌నగర్, నవరి 5

శ్వేతజాతుల ఆధిపత్యముండి వలస రాజ్యతత్వముగల రాజ్యాలబారినుండి యావత్తు ఆఫ్రికా ఖండమూ విముక్తమయ్యేవరకూ అక్కడి స్వాతంత్ర్య పోరాటము కొనసాగడమేకాక ఆ పోరాటానికి భారతదేశము బలము లభించాలనికూడా కెన్యా ఆఫ్రికా నాయకుడు టాంబోయా నేటి ఉదయము కాంగ్రెసు విషయ నిర్ణయసభలో ప్రసంగిస్తూ అర్థించాడు.

ఆఫ్రికా నేషనల్ యూనియన్, పాన్ ఆఫ్రికన్ ఫ్రీడం మూవ్‌మెంట్‌ల తరఫున టాంబోయా అభినందనలు అందజేశాడు ఆయన ఇంగ్లీషులోనే ప్రసంగిస్తూ మావ్ మావ్ ఉద్యమంతో సంబంధం ఉంచుకొన్నాడన్న నేరంపై 8 సంవత్సరాల జైలుశిక్షలోఉన్న జోమో కెన్యాటా విడుదలకై ప్రధాని నెహ్రూ సహాయం అవసరమనికోరారు

యూరోపియన్‌లుగాని ఆసియన్లుగాని ఆఫ్రికాను తమ మాతృదేశంగా భావిస్తూ స్థిరపడిపోయి ప్రత్యేకలాభాలు రియాయితీలు కోరకుండా ఉండేట్లయితే ఆఫ్రికాప్రజలు యూరోపియన్‌లతో, ఆసియన్‌లతో స్నేహాన్నే కోరుతున్నారని టాంబోయా చెల్లడించాడు. వీరివల్ల ఆఫ్రికన్‌లు ఎంతో కష్టాలపాలైనప్పటికీ వీరిపట్ల ద్వేషమాత్రం లేదని నమ్మవలసిందిగా ఆయన పేర్కొన్నాడు.

అల్జీరియా ప్రభుత్వ ప్రతినిధి మెమోరాండం

భారతదేశంలోని అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వప్రతినిధి షెరీఫ్ గులాల్ నేడు భారతజాతీయ కాంగ్రెసుకు ఒక మెమోరాండం సమర్పిస్తూ అల్జీరియా ప్రజలపై ఫ్రెంచ్ పోలీసుల అత్యాచారాన్ని వివరించాడు. అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వాన్ని భారతప్రభుత్వం గుర్తించాలని ఆతడు అర్థించాడు. రేపు గులాల్ కాంగ్రెసు సమావేశంలో ప్రసంగించనున్నాడు. గత 7సం॥గా సాగుతున్న అల్జీరియా యుద్ధంవల్ల 9లక్షలమంది చనిపోయారనీ2లక్షలమందిజైళ్లలో మ్రగ్గుతున్నారనీ 4 లక్షలమంది ఇతర దేశాలకు వెళ్లి శరణార్థులుగా జీవిస్తున్నారనీ షెరీఫ్ గులాల్ తన మెమోరాండంలో తెలిపారు.

గోవా ప్రతినిధివర్గం మెమోరాండం

డా॥ హెచ్ ఓ మాస్కరన్‌హాస్ నాయకత్వాన గోవా విమోచన సంఘ జాతీయ ప్రచార సమితి సభ్యులు 4 గురు యీవేళ ఒక ప్రతినిధి వర్గంగా వచ్చి కాంగ్రెసు అధ్యక్షునికి ఒక మెమోరాండం అందజేశారు. గోవా విముక్తికయి భారతదేశంలో ఉత్సాహోద్రేకాలు కలిగించడానికి కాంగ్రెసు తోడ్పడాలని ఈ ప్రతినిధి వర్గం కోరింది. ప్రతినిధి వర్గంలోని యితరులు: శ్రీమతి పెరాడియా, జె. ఎం. పింటో, జార్జి వాజ్, సిలోజో.

లావోస్ చట్టబద్ధ ప్రభుత్వంగా బోనోం ప్రభుత్వప్రమాణస్వీకారం

వియన్‌టైన్, జన 5

లావోసులో చట్టబద్ధ ప్రభుత్వముగా యీవేళ బోనోం ప్రభుత్వము నగర ప్రధాన బౌద్ధ దేవాలయంలో ప్రమాణస్వీకారం చేసింది.

లావోస్ అసెంబ్లీ నిన్న బోనోం ప్రభుత్వంపట్ల ఏకగ్రీవంగా విశ్వాసం వెల్లడించి ఉన్న విషయం పాఠకులకు తెలిసినదే.

ఇక లావోస్ అంతర్జాతీయ కమిషన్ పునరుద్ధరణను గురించి ప్రిన్స్ బోనోం పంపిన అంగీకార పత్రంలోని కొన్ని అంశాలకు బ్రిటన్ వివరణను కోరింది. బ్రిటిష్ విదేశాంగశాఖ మంత్రి లార్డుహోం యీవేళ భారత హైకమిషనర్ శ్రీమతి విజయలక్ష్మి పండిట్‌ను సమాలోచనలకై ఆహ్వానించారని తెలిసింది

లావోస్ యుద్ధపరిస్థితిలో మాత్రం రెండు రకాల వార్తలు అందుతున్నాయి ఏమైనాజియాంగ్‌లోవాంగ్ నగరం సమీపంలో ఆధిపత్యానికై ఉభయపక్షాలూ ఇంకా పోరాడుతున్నాయట.

ఉంటే కాంగ్రెసులోనే, లేదా కొత్తపార్టీ స్థాపన

తనకు ఇతర పార్టీలు నచ్చలేదని శ్రీ నెహ్రూ

సర్దారునగరు, జన 5

తాను కాంగ్రెసులో గనుక లేకపోతే వేరే మరో పార్టీని స్థాపించాల్సిందేతప్ప ఇప్పుడు ఉన్న మరే పార్టీలోను ఇమిడే అవకాశ లేదని నేడు ప్రధాని శ్రీ నెహ్రూ కాంగ్రెసు విషయ నిర్ణయసభలో ప్రస్తావించారు. మతవాద పక్షాలు, స్వతంత్రపార్టీ వంటి పార్టీలు ఎన్నో శతాబ్దాలక్రితం భారతదేశానికి వచ్చినవస్తాయి పి.ఎస్.పి సిద్ధాంతాలు మంచివేగాని అది తీరా పనిచేసే తీరు చూస్తే ఆశ్చర్యమవుతుంది అని ఆయన అన్నారు.

పారిశ్రామిక ప్రదర్శనస్థలమునకు బస్ సౌకర్యాలు

హైదరాబాద్, జన 5

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, రాజీగంజ్, చార్‌మీనార్, అఫ్‌జల్‌గంజ్, దిల్‌సుఖ్‌నగర్, చిక్కడపల్లి ప్రాంతముల నుండి పారిశ్రామిక ప్రదర్శన మైదానమునకు ప్రదర్శనా కాలంలో ఆర్, టి. సి. బస్సులు నడుపబడును ప్రదర్శనకు వెళ్ళువారికి సౌకర్యార్థం యీ యేర్పాటు ఫిబ్రవరి 10 వరకు కొనసాగించబడగలదు.

7 కార్యవర్గస్థానాలకు 12 మంది పోటీ

మొత్తం 25మంది నామినేషన్లువేసి తుదకు 13 గురు ఉపసంహరించుకొన్న పరిస్థితి

సర్దార్‌నగర్, జన 5

కాంగ్రెసు కార్యవర్గసభ్యులు 7 గురిని రేపు ఎన్నుకోవలసి ఉండగా నేటి సాయంత్రానికి రంగంలో 12 గురు నిలిచి పోటీ చేస్తున్నారు.

అసలు 25 నామినేషన్లు వచ్చాయి. ఈ సాయంత్రం 5 న్నర వరకు ఉపసంహరణకు గడువు ఉన్నందున వారిలో 13మంది ఉపసంహరించుకున్నారు కాగా పోటీరంగంలో 12 గురు మిగిలారు.

పోటీ చేస్తున్న వారు వీరు: శ్రీమతి ఇందిరాగాంధీ శ్రీయుతులు వై.బి. చ్యవన్, హరేకృష్ణ మెహతాబ్, కాంగ్రెసు ప్రస్తుత ప్రధాన కార్యదర్శులు సాదిఖ్ అలీ. రాజగోపాలన్, హనుమంతయ్య (మైసూరు), డా॥ రాంసుభాగ్ సింగ్ (బిహార్), సర్దార్ దర్బార్ సింగ్ (పంజాబ్), డా॥సయ్యద్ మహ్మద్, పా మహ్మద్ ఉమాయిర్ (బిహార్), సేఠ్ గోవిందదాస్ (మధ్య ప్రదేశ్), వి.బి. రాజు (ఆంధ్రప్రదేశ్).

నేడు ఉపసంహరించుకున్న వారిలో కేంద్రమంత్రులు సర్దార్ స్వర్ణసింగ్ హుమాయూన్ కబీర్, కె.డి. మాలవీయ, ఎం.వి. కృష్ణప్ప, యు.పి. ముఖ్యమంత్రి సి.బి. గుప్త మున్నగు వారున్నారు.

రేపు ఉదయం 7-30 నుండి 9-00 లోగా ఈఎన్నిక జరగుతుంది.

శ్రీ అల్లూరి ఉపసంహరణ: శ్రీ ఘోష్ ఎన్నిక

కేంద్ర ఎన్నికలకమిటీకి జరుగవలసి ఉన్న బదవసభ్యుని ఎన్నికకై నిన్న మూడో బ్యాలెట్ పిమ్మట కూడా ప్రతిష్టంభనతొలగనందున శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పోటీనుండి ఉపసంహరించుకొని శ్రీ అతుల్య ఘోష్ (పశ్చిమ బెంగాల్) ఏకగ్రీవముగా ఎన్నిక కావడానికి తోడ్పడ్డారు శ్రీ రాజు ఉపసంహరణతో శ్రీ ఘోష్ ఎన్నికయినట్లు ప్రకటింపబడింది.



సూతన వైమానిక దళాధిపతి ఏర్ మార్షల్ ఎ. ఎం. ఇంజనీర్ పాలం విమానాశ్రయంలో ఏర్ ఫోర్స్ గౌరవ వందనం స్వీకరించినప్పటి దృశ్యం.

పెట్రోలు, కిరోసిన్ అంటుకొని ముగ్గురి మృతి

కడెండాంవద్ద ఒక కంట్రాక్టర్ శిబిరంలో దుస్సంఘటన

హైదరాబాద, జన 5

కడెండాంవద్ద ఒక కంట్రాక్టరు శిబిరంలో పెట్రోలు, కిరసనాయిలు టిన్నులు నిప్పంటుకున్న ప్రమాదంలో ముగ్గురు చనిపోయారు, మరొకరికి తీవ్రంగా గాయాలు సంభవించాయి.

నిన్న ఉదయం 7 30 లకు యీ అగ్నిప్రమాదంసంభవించింది. కారణం తెలియరాలేదు, అధికారులు విచారిస్తున్నారు.

మరో శిబిరంలో కూడా అగ్నిప్రమాదం సంభవించిందనీ కొంతవరకూ ఆ శిబిరం నష్టపడిందనీ కూడా తెలుస్తున్నది.

కడెండాంవద్ద అగ్నిప్రమాదంలో మరణించిన వారు: శ్యాంసుందర్, మహ్మద్, భోజన్. గాయపడినవ్యక్తి ఆసుపత్రిలో కోలుకుంటున్నాడు.

1959 వరదలకు కొట్టుకుపోయిన కడెంనదిమీద డాం ఇప్పుడు పునర్నిర్మింపబడుతున్నది. ఈ ప్రదేశం హైదరాబాద్‌కు 140 మైళ్ళదూరాన ఉంది.

మాజీ టర్కీ అధ్యక్షుడు నిర్దోషి అని విడుదల

యాస్సిఅదా, జన 5

మాజీటర్కిష్ అధ్యక్షుడు సెలాల్ బాయర్‌ను ఉన్నతన్యాయస్థానం యీవేళ విడుదలచేస్తూ 1955 సెప్టెంబరులో జరిగిన గ్రీకు వ్యతిరేక పోరాటంతో ఆయనకేమిబాధ్యత లేదని పేర్కొన్నది

కాని మాజీప్రధాని అదనాన్ మెండెర్స్, మాజీ విదేశాంగమంత్రి ఫాతిం రుస్తుఖోర్లు మాత్రం ఆ పోరాటాలకు బాధ్యులని పేర్కొన్నది కూడ

మరో 7 గురు కూడా విడుదల చేయబడ్డారు.

పోటీకి సీనియర్-జూనియర్ వర్గాలు

కార్యవర్గ స్థానాల ఎన్నికల సరంభం

సర్దార్‌నగర్, జన 5

కాంగ్రెసు కార్యవర్గానికి 7 గురిని ఎన్నుకోడం విషయం నేడు సర్దార్‌నగర్‌లో పెద్దసంరంభంగా ఉంది.

ఈఎన్నికయ్యే పదవులకు సీనియర్ నాయకులెవ్వరూ పోటీ చేయరాదనీ జూనియర్లకు పోటీరంగం విడిచిపెట్టాలనీ ఒకవాదం ఉంది. ఏకగ్రీవ బలము కలిగిన సీనియర్లే పోటీచేసి కాంగ్రెసు అధ్యక్షుడు నామినేట్ చేసే 14 స్థానాలలో జూనియర్లను ఎన్నుకోవాలని మరోవాదంఉంది. కాంగ్రెసు అధ్యక్షుడు స్వయంగా మొదటి వాదాన్ని బలపరచి సీనియర్లను పోటీ చేయవద్దన్నారట.

అయినా నామినేషన్‌లు తీరాచూస్తే చాలమంది ముఖ్యమంత్రులు సీనియర్ కాంగ్రెసువారే కనిపించారు

న్యూయార్కు పత్తి

న్యూయార్కు	జనవరి 5
పారంభం	32-12
ముగింపు	32-09

సింహళ భారతీయుల సమస్య

సత్వర పరిష్కారంపై శ్రీమతి సిరిమావో ఆశాభావం

న్యూఢిల్లీ, జన 5

సింహళంలోని భారతీయుల సమస్య త్వరలోనే పరిష్కారం కాగలదన్న ఆశాభావాన్ని సింహళ ప్రధాన మంత్రిణి శ్రీమతి సిరిమావో బండారునాయకే వ్యక్తపరిచింది,

భారతదేశంలో 15 దినాల పర్యటన అనంతరం స్వదేశానికి ప్రయాణమయిన శ్రీమతి సిరిమావో తన విడ్కోలు సందేశాన్ని యీరాత్రి 8-30 కు ఆలిండియారేడియో నుండి బ్రాడ్‌కాస్టు చేసింది. ఇండియా సిలోన్‌ల మధ్యగల స్నేహసంబంధాల్ని బలపరచడానికి సిలోన్ ప్రభుత్వం సాయశక్తులా కృషిచేయగలదని ఆమె పేర్కొన్నది.

కివూ రాష్ట్రానికి కషమురా ఆధిపత్యం

సమితిప్రతినిధి ధ్రువీకరణ కూడా

లియొపాల్డువిల్లి, జన 5

పదవినుండి తొలగింపబడిన కాంగో ప్రధాని లుముంబా మంత్రివర్గంలో పనిచేసిన అనిసేన్ కషమురా యీవేళ ఒకప్రకటనచేస్తూ కివు రాష్ట్రంలో తాను అధికారాన్ని హస్తగతం చేసుకున్నట్లు తెలిపాడు. తాను కేంద్ర ప్రభుత్వం ఆదేశంపై కివూ రాష్ట్రాన్ని స్వాధీనం చేసుకున్నట్లాతడు రాష్ట్ర రాజధాని బుకావునుండి రేడియో ద్వారా ప్రకటించాడు.

కషమురా ప్రకటనాంశాన్ని లియొపాల్డువిల్లీలోని సమితి ప్రతినిధి ధ్రువపరిచారు.

కివూ రాష్ట్రం కాంగోకు ధాన్యాగారంవంటిది.

అరెస్టుచేయబడిన యూరోపియన్లు అంతా విడుదలచేయబడినట్లుకూడా నేడు కషమురా ప్రకటించాడు. ఐతే సమితి ప్రతినిధి యీవార్తను ధ్రువపరచలేదు.

కాసవుబూ- హామర్షెల్డ్ చర్చలు

దక్షిణాఫ్రికాకు వెళ్తూ మధ్యదారిలో నిన్న లియొపాల్డ్‌విల్లిలో ఆగిన ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి హామర్షెల్డ్ యీ వేళ కాంగో అధ్యక్షుడు కాసవుబూతో చర్చలు జరిపాడు ఈ చర్చలకు మరికొందరు కాంగో ప్రముఖులు కూడా హాజరయ్యారట

హామర్షెల్డు నేడు సమితి సిబ్బందిని కూడా కలిసి మాట్లాడారు. నేడు కూడా హామర్షెల్డు రాక సుదగ్ధంగా లుముంబా అనుకూలవర్గాలు ప్రదర్శనలు జరిపాయి. పలువురు అరెస్టు చేయబడ్డారు. గాంగో సైనికులు ప్రదర్శకుల్ని కొడుతున్నప్పటికీ సమితి సైనికులు చలించకుండా చూస్తూ నిలిచారు.

ఆస్థానకవి మృతికి సంతాప సభ

గజ్వేలు జనవరి. 5

ఆంధ్ర ప్రదేశ్ ఆస్థానకవి శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి నిర్యాణమునకు సంతాప సూచనముగా గజ్వేలులోని ప్రభుత్వోన్నత పాఠశాల ఆవరణలో సభ జరిగినది. ప్రధానోపాధ్యాయులు శ్రీ భమిడిపాటి కనకాద్రిశర్మ అధ్యక్షత వహించిరి.

శ్రీ ఎ. భీమశంకరశాస్త్రి శ్రీపాదవారిజీవితచరిత్రను శ్రీడి. వేంకటాచార్యులు వారి కవితా విశేషములను గురించి ప్రసంగించిరి. శ్రీ ఉమాపతి పద్మనాభశర్మ 'బాష్పాంజలి' కవిత చదివిరి

శ్రీ కనకాద్రిశర్మ వారి జీవిత విశేషములను గూర్చి ఉపన్యసించిరి, శాస్త్రిగారి ఆత్మశాంతికొఱకు చేసిన మౌనప్రార్థనతో సభ సమాప్తమైనది

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం

దర్శించండి

(1961 ఫిబ్రవరి 10 వరకు)

కుమారి శాయి, కుమారి సుబ్బు

(సినిమా కళాకారిణులు)

గొప్ప నృత్య ప్రదర్శనలు

1961 జనవరి 12 న సాయింత్రం 7 గంటలకు

ఎగ్జిబిషన్ థియేటర్ లో

పాశ్చాత్య నృత్యరీతులను, భరతనాట్యాన్ని, లలితనాట్యాలను దర్శించండి.

ప్రవేశరుసుం; రు. 10, రు 5, రు. 3, రు. 2.

అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనము

హైదరాబాద్.

1961 ఫిబ్రవరి 10 వరకు

రెండుసంగుల పారిశ్రామిక సంప్రదాయముతో, ప్రదర్శనాసంఘముచే బహూకరింపబడు యోగ్యతాపత్రముల ముద్రణ కనువుగా నమూనాలు జనవరి 15 లోగా అందజేయబడవలెను. ఎన్నుకోబడిన నమూనాకు రు. 116 బహుమతి యివ్వబడును. దీనికి సంబంధించిన యితర వివరాలు ప్రదర్శన కార్యాలయము హైదరాబాద్ నుండి పొందవచ్చును.

కాంగ్రెసువాదులు ఏకత్వమునకు కృషిచేయాలి

జహీరాబాదు కార్యకర్తల సమావేశంలో మంత్రి రంగారెడ్డి హితవు

జహీరాబాదు, జన 5

ప్రజలు తమ తమ విభేదాలను మరచి జాతి శ్రేయస్సునకు, దేశపురోభివృద్ధికి కృషిచేయాలని జహీరాబాదు మండల్ కాంగ్రెసు కమిటి కార్యకర్తల సమావేశంలో గత మంగళవారము మాట్లాడుచు ఉపముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి కోరారు.

కాంగ్రెసు కుల, మత విభేదాలను పాటించక ఏకత్వమునకు కృషి చేయుచున్నదని, కనుక అట్టి సిద్ధాంతమునే కాంగ్రెసు వాదులు ప్రచారం చేయుట విధియని శ్రీ రంగారెడ్డి అన్నారు.

శ్రీమతి సంగం లక్ష్మీ బాయి ఎమ్. పి. శ్రీ బాగారెడ్డి ఎమ్. ఎల్. ఏ. యీ పర్యటనలో మంత్రి వెంట నున్నారు.

శ్రీ రంగారెడ్డి జహీరాబాదు చేరగనే జహీరాబాదు పౌరులు, పరిసర గ్రామ ప్రజలువారికి ఘనమైనస్వాగతమిచ్చారు.

షాజహాన్ గంజును, విక్రయ సంఘమును మంత్రి పరిశీలించారు. పెక్కుమంది తమతమ గ్రామముల అవసరాలను తెలియజేయు విజ్ఞప్తి పత్రములను మంత్రికి సమర్పించగా వాటిని తప్పక పరిశీలిస్తానని మంత్రి వాగ్దానం చేశారు.

దివాన్ దేవిడివద్ద

గొప్పవేలం

8-1-1961 ఆదివారం ఉ॥10-0గం॥

అసలైన రంగూన్ టేక్ వుడ్ దూలములు, వాసములు, తలుపులు, కిటకీలు, జింక్ షీట్లు, ఇనుప కమ్ములు, గర్డర్లు, అనేక రకముల నిర్మాణపు సామగ్రి, ఫర్నిచర్, క్రాకరీ, డ్యూరీలు, సైకిళ్ళు మరియు గృహాలంకరణ వస్తువులు, కాగితము, కార్పెట్ కట్టింగ్, జాజిచెక్కలు, ఇనుప పట్టీలు గవర్నమెంట్ ప్రింటింగ్ ప్రెస్ నుండి తీసివేయబడిన వస్తువులు.

తనిఖీ 7-1-1961

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్ ఫోన్: 5111

7 వ సంయుక్త వారము

ఎస్. పి. పిక్చర్స్:

జాలీ నోయ్

తా: దేవానంద్, మధుబాల, హెలెన్, మదన్‌పురి, బిపిన్ గుప్త, ఓంప్రకాష్.

దిల్‌షాద్- హైదరాబాద్

మినర్వా- సికింద్రాబాద్

నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.

మరియు రమేష్- నిజామాబాద్

రాజరాజేశ్వరి- వరంగల్.

ప్రకాశ్-గుల్బర్గా.

—రూపం పిక్చర్స్ విడుదల.

(Trupix)

3వ వారము

రూప్‌కళా పిక్చర్స్:

శ్రీమాన్ సత్యవాది

తా: రాజ్‌కపూర్, షకీల,

సంగీతం: దత్తారామ్

జమ్‌ఖుద్ హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥

దీపక్ మహల్

హైదరాబాద్.

నేడు 3 ఆటలు: 3-30, 6-30 మరియు 9-30 గం॥

రేపటినుండి విజయటాకీస్

హన్మకొండ

—మ్యూజికల్ ఫిల్మ్స్ విడుదల.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం. 35280

1961 జనవరి 6

శుక్రవారము

భావనగర్ కాంగ్రెస్ మహాసభలు (2)

ప్రతి సంవత్సరము వార్షిక సమావేశాలలో కార్యదర్శులు నివేదికను సమర్పించుట జరుగుచుండును. ఈ నివేదికలో సంస్థాగతమైన వ్యవహారాల వివరణ మరియు సమీక్ష జరుగుచుండును. ఈసారికూడ కాంగ్రెస్ కార్యదర్శులు తమ నివేదికను సమర్పించియున్నారు. ఇందులోని సంగతులు పత్రికలలో ప్రకటితమైనవి. ఈ సంగతులు గమనించినప్పుడు కాంగ్రెస్ సంస్థలో తలయెత్తుచున్న అవాంఛనీయమైన పరిణామాలను కాంగ్రెస్ నాయకత్వము గుర్తించినదని వెల్లడి కాగలదు; ఈసారి కార్యదర్శులు సమర్పించిన నివేదికలో ఆత్మపరీక్ష, వాస్తవిక దృక్పథము గోచరించుచున్నవి. కాని యీ సందర్భమున మరొక విషయము కూడ గమనించవలసి యున్నది. ఈ నివేదికలో పేర్కొనిన సంగతులను కాంగ్రెస్ నాయకులు ప్రస్తావించుట యిదిమొదటి పర్యాయము కాదు. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ ప్రభృతులైన కాంగ్రెస్ నాయకులు యీ విషయమై ప్రస్తావించి పలుమారు హెచ్చరించియున్నారు. కాంగ్రెస్ పెద్దలు యింతకు పూర్వము తమ ఉపన్యాసాలలో పేర్కొనిన సంగతులే యీ నివేదికలో పునరుద్ఘాటించబడినవి.

ఈ నివేదికలో భిన్న రాష్ట్రాలలో తలయెత్తిన ముఠాతత్వాలనుగూర్చి ప్రస్తావించుట జరిగినది. ఈ ముఠాలు కాంగ్రెస్ అగ్రనాయకులకు సంతాప కారణములైనవని ఉద్ఘాటించబడినవి. ఆంధ్రప్రదేశ్‌లో తలయెత్తిన పరిస్థితులు సంతోషజనకములుగా నుండలేదనియు, మైసూరు పరిస్థితులు ఆందోళన కలిగించుచున్నవనియు, ఉత్తరప్రదేశ్ సంఘటనలు, మంత్రివర్గములైన ఆ సంఘటనల ప్రభావము దేశమంతటిని ఆకర్షించినదనియు, ఒరిస్సాలో కాంగ్రెస్ శక్తిమంతమైన సంస్థగా రూపొందవలసి యుండుననియు, కేరళలోగూడ కాంగ్రెస్ ప్రజాస్వామిక శక్తులతో చేసికొనిన ఒప్పందమును కాపాడవలసి యుండుననియు యిందులో ఉద్ఘాటించబడినది. ఈ ఉద్ఘాటనను గమనించినప్పుడు కాంగ్రెస్‌లో యీనాడు కనుపించుచున్న వ్యాధి లక్షణాలు యే యొక ప్రాంతానికిగాని, రాష్ట్రానికిగాని పరిమితమై యుండక, దేశమంతటిలో కనుపించుచున్నదని వెల్లడి కాగలదు. అందుచేత యీ వ్యాధికి చికిత్స చేయుటలో యేవిధమైన ప్రమత్తత, యేమరుపాటు అఖిలషణీయములు కావు. సకాలములో తగు చికిత్స జరుగకపోయినచో పరిస్థితులు మరింత విషమించగలవని చెప్పక తప్పదు.

ఈ నివేదికలో వ్యాధి కారణాలు, స్వరూపము చక్కగా వివరింపబడినవి. కాని సరియైన చికిత్స మాత్రము సూచించబడలేదు. కాంగ్రెస్ వాదులలో ఐకమత్యము లోపించినదని యిందులో నొక్కి చెప్పబడినది. ఇది ప్రతివారికిని గోచరించుచున్న సత్యమే. ఈ ఐకమత్యముయొక్క లోపానికి ముఠాబందీలు ముఖ్య ప్రాతిపదికలగుచున్నవి. ముఠాబందీలకు ప్రధాన కారణము అధికారవాంఛ. పదవులలో నున్నవారిని తొలగించి, తాము ఆ స్థానములను ఆక్రమించవలెనను ఆకాంక్ష సర్వత్ర కనుపించుచున్నది. ఇందుకొరకు అన్నివిధాలైన సాధనాలు అవలంబించబడుచున్నవి. లక్ష్య సిద్ధికి సాధన శుద్ధి కావలెననునది కాంగ్రెస్ ప్రధాన సిద్ధాంతాలలో నొకటి. కాని యీనాడు యేర్పాటై చెలరేగుచున్న ముఠాలు అధికారమును సంపాదించుటకు, అపవిత్రమైన సాధనాలు అవలంబించుటకు వెనుకాడుటలేదని చెప్పుటకు అనేక నిదర్శనాలు చూపించవచ్చును. క్రమశిక్షణారాహిత్యము, ముఠాల విజృంభణ, అధికార దుర్వినియోగము, అవినీతికర సాధనాల అవలంబన మొదలైనవి యీనాడు కాంగ్రెస్‌కుఅపకీర్తిని, హానిని కలిగించుచున్నవి. రోగ స్వరూపమును గుర్తించినప్పటికిని, రోగ లక్షణాలను చక్కగా వివరించినప్పటికిని, రోగ కారణాలను సరిగా తెలుసుకొనినప్పటికిని వాని చికిత్స విషయములో కాంగ్రెస్ నాయకత్వము గట్టిగా వ్యవహరించలేకపోవుచున్నదను సత్యమునుగూడ యీ సందర్భమున గమనించక తప్పదు. అందరు కలిసి చేసిన నిర్ణయాలను వెంటనేమార్చించు ఉద్దేశముతో ముఠాలు విజృంభించినప్పుడు ఆ ముఠాతత్వమును వెంటనే నిరోధించుటకు కాంగ్రెస్ నాయకత్వము సరియైన చర్యలను తీసికొనని నిదర్శనాలు చూపించవచ్చును. సంతకాల సేకరణాది ఉద్యమాలు యిందుకు నిదర్శనాలు. ముఠాతత్వాల విజృంభణకు అధిక సంఖ్యాక బలమను ముసుగు తొడిగి కపట నాటకాలను ప్రదర్శించుటజరిగినప్పుడు వాని వెనుకనున్న దుష్టశక్తుల కోరికలను దీర్చుటలో కాంగ్రెస్ నాయకత్వము సమాధానపడుట వలన క్రొత్త చిక్కులు, క్రొత్త సమస్యలు తలయెత్తి హాని కలిగించు ప్రమాదమును గుర్తించవలసియుండును. అంగ ప్రాంతములో చికిత్సకుడు దుష్టాంగంబుల ఖండించి, శేషాంగశ్రేణికి రక్షచేయవలసి యుండును. అందుకు బదులుగా దుష్టాంగ బాధను తాత్కాలికముగా ఉపశమింపజేయుటకై తాపత్రయపడుటవలన ప్రయోజనము లేదు అందుచేత దుష్టశక్తులు తలయెత్తినప్పుడు సకాలములో వాని విజృంభణ నిరోధించుటకు సమర్థులైన కాంగ్రెస్ నాయకులు తమ కర్తవ్యమును నిర్వహించవలసి యుండును. లేకపోయినచో కలుగగల అనర్థకము అపారమైనది. కాంగ్రెస్ సంస్థ శ్రేయస్సుకొరకు క్రమశిక్షణను సక్రమముగా అమలుజేయకపోయినచో అందువలన అరిష్టదాయకమైన పరిణామాలు కలుగగలవు. అటువంటి పరిణామాలనుండి కాంగ్రెస్‌ను రక్షించవలసిన బాధ్యత కాంగ్రెస్ నాయకత్వముమీద కలదు.

కాంగ్రెస్ కార్యక్రమము పార్లమెంటరీ రంగానికి మాత్రమే పరిమితము కాకూడదనియు, సంక్షేమ కార్యక్రమాలను గూర్చి, నిర్మాణాత్మక కార్యకలాపాలనుగూర్చి తగు శ్రద్ధ తీసికొనవలసియుండునని అఖిలభారత కాంగ్రెస్ సంఘము నిర్ణయించినది. ఇది మిక్కిలి ఉత్తమమైన నిర్ణయము. ఈనాడు కాంగ్రెస్ వాదులలో యెంత మంది నిర్మాణాత్మక కార్యక్రమాలకు యెంత సమయము యిచ్చుచున్నారను ప్రశ్న సహజముగా ఉత్పన్నమగుచున్నది. పదవులను ఆక్రమించియున్నవారు, పదవులకు ప్రాకులాడువారు నిర్మాణాత్మక రంగములో చేయుచున్న కృషి యేమి యను ప్రశ్నకు సమాధానమును ఆలోచించవలసియున్నది. ఈ విషయమై వివరాల సేకరణ జరిగిన బాగుండగలదు. కాంగ్రెస్ సంఘాలు యీ వివరాలను సేకరించవలసియుండును. గాంధీజీ నిర్మాణాత్మక కృషికి ప్రత్యేక ప్రాధాన్యమునిచ్చి యుండెను. నిర్మాణాత్మక రంగములతో సంబంధములేనివారికి పదవులను ప్రాప్తింపజేయుటవలన కలుగగల పరిణామాలనుగూర్చికూడ ఆలోచించిన అఖిలభారత కాంగ్రెస్ సంఘము యీ విషయమై చేసిన నిర్ణయము సముచితముగా నున్నది. ఈ నిర్ణయము అమలు జేయుటలో తగు శ్రద్ధ తీసికొనవలసియుండును.

పంచాయత్ ఎన్నికలకు అభ్యర్థులు

పార్టీప్రాతిపదికపై పోటీ ఆచరణ సాధ్యం కాదని శ్రీ సుఖాడియా

సర్దార్‌నగర్, జనవరి 5

నేటి ఉదయం కాంగ్రెస్ విషయ నిర్ణయసభ పంచాయత్ రాజ్ తీర్మానాన్ని ఆమోదించినది.

రాజస్థాన్ ముఖ్యమంత్రి మోహన్‌లాల్ సుఖాడియా ఈతీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిచ్చారు. ఏకగ్రీవంగా ఆమోదింపబడినందుకు తమ సంతోషాన్ని వ్యక్తంచేశారు.

పంచాయత్ ఎన్నికలు పార్టీప్రాతిపదికపై జరుగాలన్న ఒక సవరణకు శ్రీసుఖాడియా తన వైముఖ్యాన్ని తెలియచేశారు. పంచాయత్‌లు వేల సంఖ్యలో ఉన్నాయనీ, వీకిని వేల సంఖ్యలో అభ్యర్థులు పోటీచేస్తారు. కావున ఈఎన్నికలకు పార్టీ ప్రాతిపదికపై అభ్యర్థులనియమించడం అంతగా ఆచరణ సాధ్యం కాబోదనిఅభిప్రాయపడినారు. అభివృద్ధి కార్యక్రమాలకై గ్రామాలలో ఐక్యత కలసికట్టుగా పనిచేయడం అవసరమై ఉండగా పార్టీ అభ్యర్థుల నిలుపడంవల్ల చీలికలు పెరుగగలవేమోనని అన్నారు.

గ్రామస్థులలో అక్షరాస్యులతక్కువగావున్న గ్రామపంచాయతీలకు అధిక బాధ్యతల అప్పగించరాదని కొందరు విమర్శకుల అభిప్రాయంతో గూడా వీరు ఏకీభవించలేదు. వారు అక్షరాస్యులు కానంత మాత్రాన అజ్ఞానులని తలచరాదని వారికి అధికంగా లోకానుభవం ఉంటుందన్నారు.

మధ్యప్రదేశ్‌లో నల్గురు దొంగల వధ

గ్వాలియర్, జన 5

మోర్నా జిల్లాలో ఒక గ్రామం వద్ద పోలీస్ దోపిడి దొంగలను ఎదుర్కొంగా ఉభయులకు జరిగిన ఘర్షణలో నల్గురు దొంగలు మరణించారు. ఈ దోపిడి దొంగలవద్ద చాలా ఆయుధాలు మందుగుండు సామగ్రి దొరికినది.

పిల్లల విజ్ఞానాభివృద్ధికి ఫిల్ములు

ఉత్తమమైనవి నిర్మించాలని రాష్ట్రపతి సలహా

కొత్తఢిల్లీ, జనవరి 5

పిల్లల ఫిలిం సొసైటి పోషకులగు రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్ ఈసొసైటి బాలల మానసిక వికాసానికి తోడ్పడేవారిని విద్యావంతులచేసే చిత్రాలు తీయాలని సలహాఇచ్చారు.

ఈసొసైటిపదకొండురోజులపాటు చిన్న పిల్లలకు ఉపకరించే ఫిలిం ప్రదర్శనను ఏర్పాటుచేసినది. దీనిలో పెక్కుదేశాలలో నిర్మించబడిన ఫిలిములు ప్రదర్శింపబడినవి.

ఇతర శాస్త్రీయ ఉత్పత్తులకువలెనే ఫిలిములు మంచికి చెడుకు వాడవచ్చునని, వాణిజ్య ప్రాతిపదికపై సిద్ధంచేసే అన్ని ఫిల్ములు మంచివిగా ఉండకపోవచ్చునని, ఫిలుములు వాస్తవంగా ప్రజలకు సేవచేయగలవిగా ఉండాలంటే అవి వారి అభిరుచులను అనుసరించేవిగా కాక వారి విజ్ఞానాభివృద్ధికి దోహదకారిగా ఉండాలని డాక్టర్ ప్రసాద్ సలహా ఇచ్చారు. పిల్లలవిజ్ఞాన అభివృద్ధికి ఫిలిములు బాగాతోడ్పడుతాయని ఐతే చదువు సంధ్యలవదలివేసి పిల్లలు సినిమాల చూడటానికి ఎగబడేలా చేయరాదనిగూడా హెచ్చరించారు.

త్యాగరాజ స్మారక తపాలా బిళ్ల

తిరువయ్యారులో త్యాగరాజ పూర్వీకుల గృహంలో తొలిఅమ్మకం

న్యూఢిల్లీ, జనవరి 5

త్యాగరాజస్మారక తపాలాబిళ్లతొలి నాటి అమ్మకాలకు తిరువయ్యరులో త్యాగరాజు పూర్వీకుల గృహంలో యీనెల 8 వ తేదీ ఉదయం 7-30 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది. తిరువయ్యారులో ప్రత్యేక తొలినాటి ముద్రలు కూడా వేయబడతాయి బొంబాయి, కలకత్తా, కటక్, న్యూఢిల్లీ, హైదరాబాదు, జయపూర్, కర్నూలు, లక్నో, మద్రాసు, నాగపూర్, పాట్నా, షిల్లాంగ్, సిమ్లాలలో తపాలా బిళ్ల విక్రయ కేంద్రాలలోనూ, అలహాబాదులోని పెద్ద పోస్టాఫీసులోనూ కూడా తొలినాటి ముద్రలు వేయబడతాయి.

కర్నూలులో మురికి పేటల నిర్మూలన

కర్నూలు, జనవరి 5

కర్నూలు పట్టణంలో మురికిపేటలను శుభ్ర పరిచేందుకు తీవ్రంగా కృషి సల్పేందుకు జిల్లా కలెక్టరు అధ్యక్షతన ఒక ప్రత్యేక సలహా సంఘాన్ని కింది సభ్యులతో ఏర్పాటు చేసినారు. వారిలో జిల్లా కలెక్టరు; మున్సిపల్ కమీషనర్; మున్సిపల్ ఇంజనీరు; రెవెన్యూడివిజనల్ ఆఫీసర్లువుంటారు.

పట్టణంలో 18 ప్రదేశాలు మురికిగా వున్నవని; దాదాపు 5 వేల మంది ప్రజలు నివసిస్తున్నట్లు అంచనా వేయబడింది. తర్వాత పట్టణంలోని ముఖ్య ప్రదేశాలు శోభాయమానంగా వుండాలని కొండారెడ్డి బురుజుదగ్గర వున్న తాత్కాలిక దుకాణాలన్నీ తీసి పారవేయించారు. దానివల్ల బస్సుస్టాండు చాల కళకళ లాడుతూంది. స్థానిక పురపాలక సంఘం పారిశుధ్య విషయంలో మరేవిధంగానైనా అభివృద్ధి తెచ్చుటలేదని దానివల్లపైసంఘం చేస్తున్న కృషిని ప్రజలు అభినందిస్తున్నారు.

బెయంలో సమ్మె

బ్రిస్సెల్స్, జన 5

దాదాపు వెయ్యి మంది సమ్మెదారులు యూనివర్సిటి విద్యార్థులు రెండు బస్సులను ఒక టామును ధ్వంసం చేసి పార్లమెంటు భవనం మీదికి వెళ్ళారు. అక్కడ సాయధసైనికులు వీరిని తరిమి వేశారు. తొలుత 6 వేలనుండి 8వేల మంది వీధులలో ప్రదర్శనలు జరిపి ప్రభుత్వ కార్యాలయాలపై రాళ్ళురువ్వారు.

హైదరాబాదు రేషనలిస్టు పార్టీ ఆధ్వర్యాన యీ నెల 7వ తేదీ సాయంత్రం సుల్తాన్ బజారులోని వై. యం. ఐ. యస్. ఆవరణలో శ్రీమతి ఎలెన్ రాయ్ స్మారక సభజరుగుతుంది. శ్రీ అబ్బూరి రామకృష్ణారావు, శ్రీ దీపిక్ మొదలైనవారు ప్రసంగిస్తారు. సభకు ఆంధ్రభూమి సంపాదకులు శ్రీ పండితారాధ్యుల నాగేశ్వరరావు అధ్యక్షత వహిస్తారు.

ఎన్. జి. ఓ ల సంఘ గుర్తింపు

ప్రభుత్వచర్యకు ఉపాధ్యాయ సంఘ హర్షం

హైద్రాబాద్, జనవరి 5

ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘాన్ని తిరిగి గుర్తిస్తూ, దాని కార్యనిర్వాహక వర్గ సభ్యులపై గతములో తీసుకున్న క్రమశిక్షణచర్యలను ఉపసంహరించుకున్నందుకు ప్రభుత్వ ఉపాధ్యాయుల రాష్ట్ర సంఘం తన హర్షాన్ని వెలిబుచ్చుతూ చేసిన ప్రకటనలో యిలా పేర్కొన్నది.

వేతనాల సంఘం తన నివేదికను అందచేసిన తర్వాత తలెత్తిన సమస్యలను ప్రభుత్వం సామరస్య మార్గాన ఆనంద ప్రదంగా పరిష్కరించినందుకు ప్రభుత్వానికి ఉద్యోగులు తమకృతజ్ఞతను తెలుపుతోవలసియున్నదని, మిగిలిన సమస్యలు-ముఖ్యంగా తెలంగాణా ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులెదుర్కొంటున్న సమస్యలు కూడా ప్రభుత్వంచే చక్కగా పరిశీలించబడి త్వరలో యీ మాదిరిగానే పరిష్కారం కాగలవనే ఆశ కలుగుతోంది.

సోదర సంస్థగా వున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం చిక్కుల నుండి బయట పడ్డందుకు సంతోషంగా వున్నది.

కాంగోలో లుముంబా అధికారాన్ని తిరిగి నెలకొల్పాలి

ఆఫ్రికా, ఆసియా రాజ్యాల సమావేశాన్ని ప్రారంభిస్తూ మొరాకో రాజు సూచన

కాస్‌బ్లాంకా, జనవరి 5

కాంగోపై ఆఫ్రికా ఆసియా రాజ్యాల అగ్ర సమావేశాన్ని ప్రారంభిస్తూ నిన్న మొరాకో రాజు మహ్మద్ కాంగో వ్యవహారాల చక్కచేయడానికి కొన్ని ప్రతిపాదనలచేశారు. ఆఫ్రికన్ రాజ్యాల విధానాల సమన్వయ పరచవలసిన ఆవశ్యకత ఉందన్నారు

ఈ సమావేశానికి ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్ ఘనా అధ్యక్షులు న్క్రూమా ఎన్‌క్రూమా గినియా అధ్యక్షులు సోకెటో రెమాలి అధ్యక్షులు వోడిబోకిటుహోలిలియా విదేశాంగ మంత్రి అబ్దుల్ ఖాదర్ అల్ అలామ్ కైరోలోని సిలోన్ రాయబారి ఆల్విన్ పెరెరా అల్జీరియా తాత్కాలిక ప్రభుత్వ అధిపతి ఫర్హత్ అబ్బాస్ హాజరయినారు.

కాంగోలో సమితి శాంతి సాధన కృషి భగ్నమవడం ఈ సంస్థయొక్క భవిష్యత్ ప్రయోజనం గూర్చి సందేహాన్ని రేకెత్తిస్తున్నదని మహ్మద్ రాజు ప్రకటించారు. ప్రస్తుతం డిటెన్షన్‌లోగల కాంగో చట్టబద్ధమైన ప్రధాని పాట్రిస్ లుముంబాను తిరిగి అధికారంలోనికి తేవాలని కాంగోలోని అన్ని పార్టీల నాయకుల సమావేశాన్ని జరుపాలని కోరారు- ఆ దేశంలో రాజకీయ శాంతిని సాధించి సమితి ఇస్తున్న సాంకేతిక సహాయాన్ని హెచ్చించాలని సూచించారు. కాంగోకు అన్ని ఆఫ్రికా రాజ్యాలు సహాయపడాలని సలహా ఇచ్చారు.

హోటల్ పనివారల వేతన నిర్ణాయక సంఘం

పనివారల ప్రతినిధిగా మహేంద్రకు ప్రాతినిధ్యం

హైదరాబాదు, జన 5

ఆంధ్రప్రదేశ్ హోటల్ పనివారల సంఘ అధ్యక్షులు శ్రీ కె.ఎల్. మహేంద్రను, హోటల్ పనివారి కనీస వేతనాల నిర్ణాయక సంఘం సభ్యునిగా చేర్చుకున్నారు.

సికింద్రాబాదు హోటల్ కార్మికుల సంఘ గౌరవ కార్యదర్శి హైద్రాబాద్ తాజ్‌మహల్ హోటల్ భాగస్వామి అయిన శ్రీ ఆర్. సుందరరావు కడప లోని మణిహోటల్ యజమాని పి. జి. ఎస్. మణిని యజమానుల తరపు ప్రతినిధులుగా పైవేతనాల సంఘంలోకి తీసుకోడానికి మొదటి ప్రకటనను సవరించారు.

శ్రీ మహేంద్రతో పాటు విశాఖపట్నం హోటల్ వర్కర్లయూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. మనయ్యను కార్మికులప్రతినిధిగా జీతాలసంఘంలో చేర్చుకోవటం జరిగింది.

రాష్ట్ర రాజధానిగా వున్న జంట నగరాలలోని హోటల్ యజమానుల ప్రతినిధులకు దీనిలో తగినంత ప్రాతినిధ్యం యివ్వలేదన్న ఆందోళన యిక్కడ ఉన్నట్లు కనపడుతున్నది.

దాలమ్మ హంతకునకు ఉరితీత

హైద్రాబాద్, జన 5

గంజాం జిల్లాలోని కవిటిను మండి గ్రామానికి చెందిన బొరాకృష్ణమూర్తి అను నామాంతరం గల కిష్టమ్మకు పాపట్ల దాలమ్మను హత్య చేశాడన్న కారణముగా శ్రీకాకుళం సెషన్సుజడ్జి విధించిన ఉరిశిక్షను హైకోర్టు ఖాయం చేసింది. ముద్దాయిని గత నెల 23 న విశాఖపట్నం సెంట్రల్ జైలులో ఉరితీశారు.

నేపాల్‌లో రాజకీయ పార్టీల నిషేధం

ప్రజాస్వామ్యం గ్రామస్థాయి నుండి అభివృద్ధి పరచబడగలదని మహేంద్ర ప్రకటన

ఖాట్మండు, జనవరి 5

నేపాల్‌లోని అన్ని రాజకీయ పార్టీలను నిషేధిస్తూ మహేంద్రరాజు ఒక ఉత్త్వరును జారీచేశారు.

రాజుచేసిన ఉత్తర్వులో రాజకీయ పార్టీలన్ని ఈఉత్తర్వుచేయబడిన లగాయతు అక్రమమైనవిగా ప్రకటింపబడినవి. దేశంలో ప్రజల పంచాయతీ ప్రజాస్వామ్యం అభివృద్ధిచేయబడ గలదని మహేంద్ర సూచించారు. పైనుండి ప్రజాస్వామ్యాన్ని అభివృద్ధి పరచే ప్రయోగం విఫలమైనందున ఇది అట్టడుగు అనగా గ్రామాలస్థాయి నుండి అభివృద్ధి చేయబడగలదని తెలిపారు.

రాజకీయపార్టీల నిషేధించే తమ చర్యను నేపాల్ రాజు సమర్థించుకొంటూ ఇవి జాతీయ పునర్నిర్మాణ కృషిని ప్రజాచైతన్యాన్ని చెడగొట్టే అవకాశం ఉన్నందున తాము ఇలా చేశామన్నారు. ప్రస్తుతపరిస్థితుల ననుసరించి దేశాన్ని ముందుకు తీసుకొపోవలసిఉన్నదన్నారు. ప్రభుత్వపు అన్ని స్థాయిలలో ప్రజల సహకారాన్ని తాము ఆశిస్తున్నామన్నారు. తాము అన్ని దేశాలతో స్నేహాన్ని అనుసరించగలమని నిశ్చయమని తటస్థవిధానమని మహేంద్రరాజు ప్రకటించారు.

గృహ పరిశ్రమలకు, చేనేత సహకార సంఘాలకు ఒకే ఒక బ్యాంకు

చేనేతపరిశ్రమ విచ్ఛిత్తికే కారణం కగలదని శ్రీ కోటయ్య వెల్లడి

హైద్రాబాదు, జన 5

చేనేత కార్మిక సంఘాలతో సహా గృహ పరిశ్రమలకు ఆర్థిక సహాయమందజేయుటకు బ్యాంకును స్థాపించవలెనను యెట్టి ప్రతిపాదనయినా ప్రభుత్వము ముందన్నచో తుది నిర్ణయము చేయుటకు పూర్వము ఆ విషయము రాష్ట్ర చేనేత సలహా సంఘము దృష్టిలోకి తేవాలని ఆంధ్ర చేనేత కార్మికుల సమాఖ్య కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఎమ్. ఎల్. ఏ. యిచట అన్నారు.

చేనేత పరిశ్రమకు ప్రత్యేకముగా కేంద్రములో ఒక సంఘము నేర్పాటు చేయుట ముఖ్యమని వారన్నారు.

రాష్ట్ర ప్రభుత్వము లఘుపరిశ్రమలకు ఆర్థిక సహాయమిచ్చు నిమిత్తమై ఒక పారిశ్రామిక సహకార బ్యాంకును స్థాపించ యత్నించుచున్నదను విషయాన్ని గూర్చి మాట్లాడుచు యీ ప్రతిపాదనలో చేనేత సంఘాలుగూడ కలుపబడతాయో లేదో సరిగా తెలియదని శ్రీ కోటయ్య సంశయ పడ్డారు.

చేనేత సహకార సంఘాల రాయబార ఫలితంగా ప్రత్యేకముగా సహకార సంఘాలకు ఆర్థిక సహాయ మందజేయుటకు ఒక బ్యాంకును స్థాపించు విషయాన్ని పరిశీలించి నివేదిక సమర్పించుటకై ప్రభుత్వము ఒక ప్రత్యేకాధికారిని నియమించిందని, ప్రత్యేకాధికారి నివేదిక అందిన తరువాత ప్రభుత్వం రిజర్వు బ్యాంకుతో సంప్రదించగా అది అంగీకరించబడలేదని, చేనేత కార్మికులసదస్సుగూడ ప్రత్యేక బ్యాంకు స్థాపనకై ముఖ్యంగా నచ్చచెప్పినదని. యిట్టి పరిస్థితులలో ప్రభుత్వం చేనేత కార్మిక సంఘాలతో సహా గృహ పరిశ్రమలకు ఒకే బ్యాంకును స్థాపించనుద్దేశించుట పొరపాటని, ఒకవేళ అదే నిజమైతే నాఅభిప్రాయంలో ప్రభుత్వ ఉద్దేశము సబబైనది కాదని శ్రీ కోటయ్య అన్నారు.

గృహ పరిశ్రమలు చేనేత పరిశ్రమకు చాలా భిన్నమైనవి ఇంతవరకే అభివృద్ధి దశ నందుకొన్న చేనేత పరిశ్రమను యితర గృహ పరిశ్రమలతో జతపరచిన పరిశ్రమ విచ్ఛిత్తికే కారణమౌతుందని శ్రీ కోటయ్య తెలిపారు.

ఆక్సిజన్ కర్మాగారం ప్రేలి 9 మంది మృతి

డోర్ట్‌మండ్, జన 5

ఇక్కడ ఒక ఆక్సిజన్ ఉత్పత్తి చేసే కర్మాగారం ప్రేలిపోయి అందులో పనిచేసే తొమ్మిదిమంది చనిపోయారు. కొంతమంది ప్రేలుడు తాకిడికి కొట్టుకొనివచ్చి వీధిలో పడినారు. ఆరుగురికి తీవ్రంగా గాయాలు తగిలినవి. ఇద్దరి జాడ తెలియడంలేదు.

.....

టైప్‌రైటింగ్ పరీక్షలు

హైద్రాబాద్, జన 5

గత అక్టోబరులో జరిగిన టైప్ రైటింగ్ ప్రాత పరీక్షలను పురస్కరించుకొని జరుపవలసిన మౌఖిక, ప్రయోగ (ఓరల్, ప్రాక్టికల్) పరీక్షలు యీనెల 9నుండి 12 వరకు యిదివరకు నిర్ణయించబడ్డ ఆయా కేంద్రాలలో నిర్వహించబడగలవని ప్రభుత్వ ప్రకటనలో పేర్కొనబడింది.

యు. పి. మంత్రి వర్గ విస్తరణ

కేంద్ర హోం మంత్రితో సి. బి. గుప్త చర్చలు

సర్దార్‌నగర్, జన 5

యు. పి. ముఖ్యమంత్రి సి. బి. గుప్త కేంద్ర హోం మంత్రి పండిత్ పంత్‌తో తన మంత్రివర్గ విస్తరణ గూర్చి సంప్రదింపులు జరుపగలరని తెలుస్తున్నది.

పత్రికా ప్రతినిధులు గుప్తను కలుసుకోగా తమ మంత్రివర్గంలో చేర నిరాకరించిన వారు తమ మిత్రులు సహచరులని వారి సహకారాన్ని సంపాదించుటకై తాము ఎట్టి చేరానికి దిగేది లేదని తెలిపారు.

హైద్రాబాదు జిల్లా పరిషత్

ఉద్యోగుల కార్యనిర్వాహక వర్గం ఎన్నిక

హైద్రాబాదు, జన 5

హైద్రాబాద్ జిల్లా పరిషత్తు ఉద్యోగులసంఘము జనవరి 3వ జిల్లా పరిషత్తు కార్యదర్శి శ్రీ గోపాలకృష్ణారావు బి. ఏ; ఎల్. ఎల్. బి. అధ్యక్షతన సమావేశమై క్లర్కుబ్బు ముసాయిదా నిబంధనావళిని కొద్దిమార్పులతో ఆమోదించినది.

అదేసమావేశంలో పరిషత్ అధ్యక్షులు డా॥ లక్ష్మీనరసయ్య ఎమ్. ఎల్. ఎ. గౌరవనీయ అధ్యక్షులుగ, శ్రీ రాంనరసయ్య ఉపాధ్యక్షులుగ, శ్రీ ఎమ్. ఎ. నసీం కార్యదర్శిగ, శ్రీ హెచ్. చంద్రశేఖర్ సహాయ కార్యదర్శిగ, యితర ముగ్గురు కార్యవర్గ సభ్యులుగ యెన్నుకోబడినారు.

జిల్లాపరిషత్తు ఉప కార్యదర్శి శ్రీ పి. మన్నధకిషన్, అసిస్టెంట్ ఇంజనియర్లు శ్రీయుతులు ఎ వెంకటాచార్య, కిషన్‌రావుకూడ యీ సమావేశంలో పాల్గొన్నారు.

ఆలేరులో ఉపముఖ్య మంత్రిచే పేదలకు భూముల బహూకరణ

ఆలేరు, జనవరి 5

రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి శ్రీ కొండా వెంకటరంగారెడ్డి యీ నెల 1న ఇక్కడ భువనగిరి తాలూకాలోని 15 వందలఎకరాల పోరంబోకు భూమిని 150 మంది నిరుపేదలకు పంపకం చేస్తూ వారందరికి భూమి పట్టాలను (సర్టిఫికెట్లు) బహూకరించారు. ఈసందర్భములో జరిగినసభలో ఆయన చేసిన ప్రసంగంలో భూమిని పొందినవారు దానిని దుర్వినియోగం చేయకుండా అనుభవించవలసిందనిహితవు చెబుతూ మిగిలినభూమినికూడ యీ విధంగానే పేదలకు యివ్వబడుతుందని అన్నారు.

తర్వాత తహసీల్దార్ శ్రీ విశ్వ

ప్రకటన

సమస్త జనులకు తెలియజేయడమేమనగా నేను ఏదలాబాద్ గ్రామం తా॥ శర్కి జిల్లా హైద్రాబాద్‌లో యుండబడే నాయొక్క క్రింద చూపబడిన హక్కులు గల రెండు ఇండ్లు కీ॥ శే॥ సాల్వేరు నారాయణ భార్యయగు లక్ష్మీబాయిగారిపేర పూర్వము నేను కీ॥ శే॥ సాల్వేరు నారాయణగారి వద్ద కీసుకున్న అప్పుకింకి విక్రయంచేసి వారిపేర రిజిస్ట్రి జేయబోవుచున్నాను. కావున ఇట్టి విక్రయ రిజిస్ట్రి గురించి ఎవరికైగాని ఏలాంటి ఆక్షేపణ యున్న యెడల వారం రోజులలో నా వద్దకువచ్చి వారి వారి హక్కుల విషయమై నాతో మాట్లాడగలరు. లేనిచో అటుమీదట పైవారి పేర విక్రయ రిజిస్ట్రి చేయబడును. తరువాత ఏలాంటి ఆక్షేపణవెల్లనేరదు.

ఇట్లు
కాలేరు పెద్ద పర్శరాములు
వ॥ నర్సిములు.

సాకిన్ ఏదలాబాద్, తా॥ శర్కి జిల్లా హైద్రాబాద్ A P.
తేది. 5-1-1961

మొదటి ఇంటి హద్దులు.	రెండవ ఇంటి హద్దులు.
తూర్పు: కాలిస్థలము	దారి
ఉ. పోతనకు నర్సిములుఇల్లు	దారి
ప. దారి	మల్రాలనర్సమ్మ ఇల్లు
ద. దారి	దారి

సంక్రాంతికి నూతన స్టాకు వచ్చినది!

అందమైన డిజైనులలో ఆకర్షణీయ రంగులలో అధునాతన ఎంపికలకు అందమైన పీరెలు, బ్లౌజు పీసులకు తగిన రంగులలో గలవు.
పురుషులకు ఉలెన్, రాయన్ సూటింగులు.

సరసమైన ధరలకు బిన్నీ రకపు వస్త్రము లభించును.

నీలకంఠం బాలకిష్టయ్య

బట్టలదుకాణం
సుల్తాన్‌బజార్, కోఠీ గేటు ఎదుట, హైద్రాబాద్.
[A. A.]

జమ్మాపూర్ లివర్‌క్యూర్
పిల్లల లివర్, స్లీన్ వ్యాధులకు

ప్రతినెల పర్యటన కార్యక్రమం

మా ఖాతాదారుల సౌకర్యమునకు మరియు లాభము కొరకు మా డాక్టర్ ను దిగువ చూపబడిన ప్రదేశములలో వాటికి ఎదురుగా పేర్కొనబడిన తేదీలయందు ప్రతినెల సంప్రదించవచ్చును.

ప్రదేశము	తేది	సమయము	అడ్రసు
సికింద్రాబాద్	8	ఉ॥ 9-0 నుండి 12-0 సా॥ 3-0 ,, 5-0	తాజ్‌మహల్ హోటల్ సరోజినీదేవి రోడ్.
హైద్రాబాద్	9&26	ఉ॥ 9-0 ,, 12-0 మరియు సా॥ 3-0 నుండి 5-0	న్యూ తాజ్ మహల్ హోటల్, (లాడ్జింగ్ సెక్షన్) పూర్వపు ఇండియా కాఫీహౌస్, రెసిడెన్సీ రోడ్.

జమ్మివెంకట రమణయ్య & సన్స్, మద్రాసు-4.

బ్రాంచీలు:
17/888, హనుమాన్ గాంధినగర్, బకింగ్‌హామ్‌పేట (P.O.) విజయవాడ-2. ఓరుగంటి వారివీధి, విజయనగరం సిటీ.

అ
అద్భుత
ఆనందం

కొత్త టాయిలెట్ సబ్బు
మాయ నుంచి
వచ్చే మీగడ నురుగువల్ల
మీ చర్మానికి
పత్రమృదుత్వం పుష్పశోభ
లభిస్తాయి.

స్వస్తిక్ ఆయిల్ మిల్స్ లిమిటెడ్, బొంబాయి.

ఆకాశవాణి

హైదరాబాద్ - ఎ

406.4 మీ (740 కిలోసై)

శనివారం జనవరి 7

ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 విజయవాడవలె 7-45 సంగీత శిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చి నుండి రిలే), 10-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి (విజయవాడ నుండి రిలే), 1-10 లలిత్ సంగీత్, విమలా పద్మనాభన్ 1-50 తె. వా, 2-00 పలూస్‌కర్: శాస్త్రీయ సంగీత్ 2-10 ఉ-వా, 2-20 ప్రకటిత బడును 2-30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-00 త్యాగరాజ ఉత్సవము, (తిరుచ్చి నుండి రిలే), 3-45 బాల వినోదం 4-45 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చి నుండి రిలే), 5-15 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 "నగరవాణి" 7-00 తె-వా, 7-15 ఘాలిబ్ కీ ఘజలేం నిలయ విద్యాంసులు 7-30 త్యాగరాజ ఉత్సవం, (తిరుచ్చి నుండి రిలే) 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 గ్రామ సంగీతం 8-45 నేటి ప్రసంగము 8-55 విరామసంగీతం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము (ఢిల్లీనుండి రిలే) 11-00 త్యాగరాజ ఉత్సవం (తిరుచ్చి నుండి రిలే), 12-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హాయిదరాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 ప్రసారసమాప్తి.

30.86మీ(9720 కిలోసై)

మ॥ 12-30 హైదరాబాద్ ఎ వలె, 2-10 వయొలిన్: నిలయ విద్వాంసుడు 2-20 హైదరాబాద్ ఎ వలె 2-40 వాతావరణ సూచన, 3-00 హైద్రాబాద్ ఎ వలె, 5-15 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసైసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము 7-30 హైదరాబాద్ ఎ వలె, 8-30 త్యాగరాజ ఉత్సవము (తిరుచ్చి నుండి రిలే) 9-00 ఆం-వా, 9-15 కాకి ముక్కుకి దొండపండు నాటిక రచన: ఎన్. ఇందిరాదేవి 9-30 హైదరాబాద్ ఎ వలె, 12-00 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-35తిరుప్పావై :సప్తపది: 6-40 భక్తిరంజని: ఆదిభట్ల నారాయణదాస్ కీర్తనలు 7-00 తె- వా, 7-15 త్యాగరాజకృతిసమామ్నాయం 7-45 సంగీతశిక్షణ 8-00 ఆం-వా, 8-15 హిందీలోవార్తలు, 8-30 త్యాగరాజ ఉత్సవం (రిలే)10.30 ప్రసారసమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాద్ నుండి రిలే) 1-00 "వనితావాణి" త్యాగ సేవాసక్త బెంగుళూరు నాగరత్నము రూపకము రచన: సత్య 1-30 త్యాగరాజ కృతి సమామ్నాయం 1-50 తె-వా, 2-00 పిల్లలకు సంగీత శిక్షణ చిలుకపలుకులు 2-20 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము. 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 త్యాగరాజ ఉత్సవం (రిలే), 8-30 (ఢిల్లీనుండి రిలే) 8-30 త్యాగరాజ కృతి సమామ్నాయం: 9-00ఆం- వా, 9-15 హైదరాబాద్ ఎ వలె 9-30 త్యాగరాజ ఉత్సవం (రిలే), 12-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ఎమ్మిగనూరులో ఆటల పోటీలు

కర్నూలు, జన 5

కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు పంచాయతీ సమితి ఆధ్వర్యాన వికాస మేలా, పశుప్రదర్శనశాల; ఆదోని జిల్లా ప్రాంతీయ పరిషత్తు; పంచాయతీ సమితి ఉద్యోగస్తుల ఆటల పోటీలు నిన్నటి రోజున జిల్లా కలెక్టరు శ్రీ జి నారాయణశెట్టి ప్రారంభోత్సవము చేశారు.

ప్రారంభములో సమితి అధ్యక్షులు శ్రీ హనుమంతరెడ్డి స్వాగతం తెల్పారు. బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు శ్రీ జి. వి. కృష్ణమూర్తి సమితి ప్రాంతంలోని అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెల్పారు. ఆటల పోటీల కార్యక్రమాలను శ్రీ పద్మశ్రీ మాచాని సోమప్ప ప్రారంభించారు. మాజీ పార్లమెంటు సభ్యులు శ్రీ వైగా దెలింగన్న గౌడు అధ్యక్షత వహించారు. ఈ మేలా ఉత్సవాలు మూడు రోజులు జరుపబడును. సాంఘిక విద్యా ప్రచారకులు శ్రీ ఎన్. టబులపతి వివిధ వినోద విజ్ఞాన ప్రదర్శనములను ప్రతి రోజు జరిపించారు.

(మా. వి.)

నగర వార్తలు

ఆస్థానకవి నిర్యాణానికి సంతాప సభ

ది 7-1-1961 శనివారము సాయంత్రము 6 గంటలకు మహామహోపాధ్యాయ, కవిసార్వభౌమ, ఆస్థానకవి శ్రీ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రిగారు పరమపదించిన సందర్భమును పురస్కరించుకొని శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషానిలయ భవనమున సంతాపసభ జరుగును. ఈసభ శ్రీకృష్ణదేవరాయ ఆంధ్ర భాషానిలయము, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, ఆంధ్ర సారస్వత పరిషత్తు, ఆంధ్ర రచయితల సంఘము ఆంధ్ర విశ్వసాహితి, నవ్య సాహితీ సమితి కళాని కితన్‌ల సంయుక్త ఆధ్వర్యమున జరుగును. శ్రీ గిడుగు సీతాపతిగారు శ్రీ తాపీధర్మారావుగారు మున్నగు పెద్దలు ఉపన్యసింతురు.

సైగల్ వర్ధంత్యుత్సవం

సైగల్ వర్ధంత్యుత్సవ సందర్భములో ఈ నెల 14న గాంధీభవన్‌లో సంగీతపోటీ కార్యక్రమాలు ఏర్పాటు చేయబడినవి. ఇవి న్యూ డ్రామెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యాన జరుగనున్నవి.

ఖుస్రోరచన ప్రచురణ సంస్థ

భారతదేశంలోని పర్షియన్ కవిహజరత్ ఖుస్రోరచనలను ప్రచారములోకి తేవడానికి హైదరాబాదులో బజామె-ఖుస్రో అనే ప్రచురణ సంస్థ నెలకొల్పబడింది. ఈనెల 17న దీనికి ప్రారంభోత్సవము జరుగుతుంది. యీ సందర్భములో "ఖవాలీ" కార్యక్రమమేర్పాటు చేయబడింది.

సంస్థ అధ్యక్ష ఉపాధ్యక్షులుగా సయ్యద్ యిబ్రహీం, సయ్యద్ సైదుల్లా కార్యదర్శి, సహాయకార్యదర్శి, కోశాధికారులుగ సయ్యద్ అబ్దుల్ ఖాసీం, సయ్యద్ ఖుతుబుద్దీన్ గార్లు నియమితులయ్యారు.

మాజీనేరస్తులకు ఉద్యోగకల్పన

పునరావాస కార్యక్రమములో ఒక భాగముగా కొంతమంది మాజీ నేరస్థులను పోలీసుశాఖలో చేర్చుకొని వారికి వృత్తికల్పించటము జరిగింది.

ఈ పోలీసులచేత భోల్ పేట ఇంకా తదితర ప్రాంతాలలో దొంగసారాయి అమ్మకము చేయువారిని పట్టుకోవడములో శిక్షణ ఇవ్వబడినది. చాలమంది యిలాంటి నేరస్తులు నిరుద్యోగులుగా ఉన్నారు.

గౌరవప్రదమైన ఉద్యోగము చేయడానికి వీరిలో కొద్దిమంది ముందుకు వచ్చారని, వారిని పోలీసు సిబ్బందిలోకి చేర్చుకోవడము జరిగిందని ఒక పోలీసు అధికారి ప్రతినిధి తెలియచేశారు.

లియోపాల్డువిల్లీలో హామర్ షెల్డు

లియోపాల్డువిల్లీ, జనవరి 5

కాంగో తొలిప్రధాని పాట్రిస్ లుముంబాను విడుదల చేయవలసినదిగా నిన్న సమితి ప్రధాన కార్యదర్శి హామర్ షెల్డు ఇక్కడికి వచ్చినప్పుడు దాదాపు 200 మంది కాంగో ప్రజలు ప్రదర్శనల జరిపారు.

హామర్ షెల్డు న్యూయార్కునుండి జెట్ ఎయిర్ లైనర్‌లో వచ్చారు. వీరికి 50మిలియన్ సాయుధ సైనికులు కావలా ఇచ్చారు. హెలికాప్టరులో హామర్ షెల్డు సమితి కార్యాలయానికి వెళ్ళిపోయారు.

ప్రభుత్వ ఆఫీసు గుమాస్తాలచర్య

మఖ్తల్, జనవరి 5

మఖ్తల్ మునిసిపాలిటీవారు స్థానిక ప్రజాప్రయోజనార్థమై ఒక భూమిని మరియు బావిని రు. 500 లకు కొని తమ కమిటిలో ప్యాస్ చేసికొని ప్రభుత్వామోదము కొరకు కలెక్టరు (ఎల్. ఏ.) మహబూబ్‌నగరుగార్కి పంపియుండిరి. అట్టి దానిని కలెక్టరుగారు 17-12-1960 రోజు ఆమోదించారు. యల్. ఏ. సెక్షన్‌లో పని చేయుచున్న గుమాసా దానిని మజారియా ది. 17-12-1960 రోజే చేసి, అట్టికవర్లు తన ఇంటిలో యుంచుకొన్నాడు. హైద్రాబాదుకుగానీ, మఖ్తల్‌కుగానీ ఇంతవరకు పంపించలేదు. పోస్టులో వేయలేదు.

కాగజ్‌నగర్ కార్మికుల వివాదాలు

హైద్రాబాద్, జనవరి 5

సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని సిర్ సిల్క్ సంస్థ హోటల్ యజమానులకు సిబ్బందికి మధ్యపర్వడ్డ కొన్నితగాదాల పరిష్కారార్థము హైదరాబాదులోని కార్మిక న్యాయస్థానానికి నివేదింపబడింది.

సిర్పూర్ కాగజ్‌మిల్లు హోటల్ యజమానులకు కార్మికులకు మధ్య యీమాదిరి వివాదమే ఏర్పడిందని దానినికూడ న్యాయస్థానము తీర్పుకై పంపటము జరిగిందని తెలుస్తున్నది.

పరమాణు శక్తి రంగంలో అద్భుత విజయాలు

1960 లో శాస్త్రజ్ఞులు నిర్మించిన అనేక కొత్త సాధనాలు

వాషింగ్‌టన్, జనవరి 5

పరమాణు శక్తిని మానవ కల్యాణానికి వినియోగించే పరికరాలు, పద్ధతుల, సాధనాల అభివృద్ధి, విషయములో 1960 లో అమెరికన్ శాస్త్రవేత్తలు గొప్ప విజయాలు సాధించారు. ఉదజని శక్తిని శాంతియుత ఉపయోగాలకు వీలుగా జనింపచేయటం మొదలుకొని జలగర్భంలో ప్రపంచ ప్రదక్షిణలు చేయగల అణుశక్తి చోదిత నౌకల నిర్మాణం వరకు అనేక రంగాలలో ఈ విజయాలు సాధించబడినవి.

ఉదజని శక్తి- సౌరశక్తి కాలిఫోర్నియా యూనివర్సిటీ రెండు సందర్భాలలో రెండు విడివిడి పరిశోధనలు సాగించి సాధించిన విజయాలు 1960 లో పరమాణుశక్తి రంగంలో విశిష్టమైనవనవచ్చును. అమెరికా బ్రిటన్, సోవియట్ రష్యాలలో జరుగుతున్న అనేక శాస్త్ర పరిశోధనలలో ఈ యూనివర్సిటీ ప్రయోగం ఒక భాగం.

సూర్య రశ్మిలో సదా వెలుగుతూ ఉండే అణుశక్తిని పట్టి ఉపయోగానికి తేవటమే ఈకాలిఫోర్నియాప్రయోగ లక్ష్యం. భారపు ఉదజని అణువులు సంయోజనము గావించబడినప్పుడు జరిగే ప్రక్రియనుంచి ఈ బ్రహ్మాండమైన శక్తి ఉద్భవిస్తుంది. ఇప్పటి పరమాణు శక్తి ఉత్పాదక యంత్రాలు యురేనియ అణువులను బ్రద్దలు కొట్టటంద్వారా శక్తిని జనింపజేస్తున్నవి. అయితే ఈ పద్ధతిలో జనించే శక్తి ఉదజని అణు సంయోజనంవల్ల జనించే శక్తికంటే తక్కువగా ఉంటుంది.

ఉదజని అణు సంయోజన ప్రక్రియను జయప్రదంగా జరుపగలిగిన నాడు కొన్ని లక్షల సంవత్సరాల తరబడి ప్రపంచం యావత్తుకి కావలసిన శక్తిని లభింపజేసుకోవచ్చును. అప్పుడిక శక్తికి కొరవ కరువులు అంటూ ఉండవు. ఈ భారపు ఉదజని సముద్ర జలాలలో అపారంగా లభిస్తుంది.

అయస్కాంత అద్దపు యంత్రం: కాలిఫోర్నియా యూనివర్సిటీ తాలూకు లారెన్సు రేడియేషన్ లేబరేటరీలో డాక్టర్ ఫ్రెడరిక్ పాచ్. కోయెన్సుజెన్ నాయకత్వాన కొందరు పదార్థ విజ్ఞాన శాస్త్రజ్ఞులు భారపు ఉదజని ప్లాస్మాను రకోట్ల డిగ్రీల ఫారన్ హైట్ ఉష్ణోగ్రత వద్ద సెకండులో వెయ్యోవంతు కాలం నిలిపి ఉంచగల్గారు. ఈ విషయంలో ఇదివరకు జరిగిన ప్రయోగాలన్నిటికంటే ఇది కొన్ని వందల రెట్లు కాలం ఎక్కువ. అంతేకాదు. ఉష్ణోగ్రత కూడా ఇంత ఎక్కువ ఇదివరకు ఎన్నడూ సాధించబడలేదు. అతి ఉష్ణ ఉదజని పదార్థాన్ని అయస్కాంత క్షేత్రాల మధ్య నిలిపి ఉంచగల అయస్కాంత అద్దపు యంత్రం (మేగ్నటిక్ మిర్రర్ మెషిన్) అనే సాధనం సహాయంతో ఈ శాస్త్రజ్ఞులు ఇట్లా చేయగల్గారు.

స్కిల్లా: అంతకు ముందు, ఈ కాలిఫోర్నియా యూనివర్సిటీచే నిర్వహింపబడుతున్న అమెరికా అణుశక్తి కమిషన్ తాలూకు లాస్ ఎలామాస్ లేబరేటరీలో డాక్టర్ జేమ్సు ఎల్. టక్, నాయకత్వాన మరొక శాస్త్రజ్ఞుల బృందం తాము మొదటి సారిగా కంట్రోల్డు థర్మో న్యూక్లియర్ రియాక్షన్ (ఉదజని అణు సంయోజన క్రియ)ను సాధించినటు తెలిపారు. వీరు స్కిల్లా అనే మరొక రకం సాధనాన్ని ఉపయోగించారు. వీరి ప్రయోగంలో కొన్ని లక్షల డిగ్రీల ఉష్ణోగ్రతలో ఉదజని అణువులను సెకండులో పది లక్షల వంతు కాలం నిలపగలిగారు. అది అప్పటికి అపూర్వ విజయం గావించబడింది.

విరివిగా అణు విద్యుచ్ఛక్తి: అమెరికాలో ప్రభుత్వ ప్రమేయం లేకుండా ప్రయివేటు సంస్థలు నిర్మించిన అణు విద్యుచ్ఛక్తి ఉత్పాదక కేంద్రం 1960 లో పని ప్రారంభించి షికాగో ప్రాంత పరిశ్రమలకు, గృహాలకు సమృద్ధిగా విద్యుచ్ఛక్తిని అందజేస్తున్నది. కామన్వెల్తు ఎడిసన్ కంపెనీ అనే సంస్థ ఖర్చుతో నిర్మించిన డ్రెస్డెన్ అణు విద్యుచ్ఛక్తి కేంద్రం, 1,80,000 కిలోవాట్ శక్తితో విద్యుచ్ఛక్తి జనింపజేస్తున్నది. అమెరికాలో ఇంత హెచ్చు శక్తిగల విద్యుత్కేంద్రం ఇదే.

గ్రీన్లాండ్ మంచు కప్పు క్రింద సంచార అణుశక్తి ఉత్పాదక యంత్రం నెలకొల్పబడింది. అక్కడ సెంచరీ క్యాంపులో ఉండి పనిచేస్తున్న 100 మందికి కావలసిన విద్యుచ్ఛక్తినీ, అవి నీ ఇది సప్లయి చేస్తున్నది. సెంచరీ క్యాంపు అనేది ఒక మంచు గర్భ పరిశోధన కేంద్రం. ఆర్కిటిక్ (ఉత్తరధ్రువ) ప్రాంతంలో సంవత్సరం పొడుగునా ఉండి

(నాల్గవ పేజి చూడుడు.)

కరీంనగర్ జిల్లా పంచాయత ఎన్నికలు

8 గ్రామాలు కాంగ్రెస్‌కై వరం

కరీంనగర్, జనవరి 5

కరీంనగరం జిల్లా కరీంనగరం తా॥ గ్రామాలు పర్లపల్లి, గరిశకుర్తి, జెజ్జంకి గ్రామాలలో పాత పంచాయతి ఎన్నికల గురించి అభ్యర్థి పత్రములు డిసెంబర్ 26 న దాఖల్ చేయబడెను పోటిలేని కారణంగా పర్లపల్లి 8, గరిశకుర్తి 10, జెజ్జంకి 12 స్థానాలు ఏకగ్రీవముగా ఎన్నుకోబడినట్లు రిటర్నింగ్ ఆఫీసరు ప్రకటించిరి ఎన్నుకోబడిన మొత్తం అభ్యర్థులు కాంగ్రెస్ పార్టీకి చెందినవారె.

4 గురు హంతకులకు 7 సంవత్సరాల కఠినశిక్ష

నిజామాబాదుజిల్లా సెషన్స్‌కోర్టు తీర్పు

నిజామాబాద్, జనవరి 5

లంబాడి హతచయ్య హత్యకు కారకులైన వసరామ్ మరియు ముగ్గురికి, నిజామాబాదు సెషన్స్ జడ్జి ప్రతి ఒకరికి 7 సం॥ల కఠిన శిక్ష విధిస్తూ తీర్పు నిచ్చారు. ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటరైన శ్రీగంగారెడ్డి ప్రభుత్వము తరపున, నిందితుల తరపున శ్రీ మురళీధర్ కాండ్లికరు వాదించారు.

(మా. వి.)

నిజామాబాద్‌లో దారుణహత్య

నిజామాబాదు, జన 5

జనవరి 1న నిజామాబాదు టౌన్‌లో షేక్ బాబు, సయీద్ అను వారి మధ్య జరిగిన కలహ కారణంగా మరునాడు ఉదయం 9-30 గంటలకు సయీద్, మహమ్మద్ హుసేన్, అబ్దుల్లా అను ముగ్గురు షేక్ బాబుపై దాడి చేసుకున్నారు. అదే సమయమున ముగ్గురిలో నొకరు బాకుతో షేక్ బాబును పొడువగా అతడు మరణించాడు. హంతకులు ముగ్గురు హత్యానంతరం పారిపోయారు. పోలీస్ వారికై అన్వేషించుచున్నది.

(మా. వి)

నిజామాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ

నిజామాబాద్, జనవరి 5

జనవరి 2 న నిజామాబాద్ జిల్లా వైశ్య యువజన సంఘ వార్షికోత్సవము నూతన ఉన్నత పాఠశాలలో జరుపబడినది. ఈ సందర్భమున ఉదయం 9 న్నర గంటలకు జిల్లా ఆర్యవైశ్య మహాసభాధ్యక్షులు శ్రీ దొంతుల గుండయ్య ఝండా నావిష్కరించిరి. అతర్వాత 10 గంటలకు వైశ్య యువజన సంఘ సమావేశము. మధ్యాహ్నము 2 గంటలకు జిల్లా వైశ్యసంఘ సమావేశము జరిగినవి.

సాయంత్రం జరిగిన మహాసభకు ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభాధ్యక్షులు శ్రీ కె. ఆర్. కృష్ణయ్య శెట్టి అధ్యక్షత వహించారు. వైశ్య సంఘాధ్యక్షులు శ్రీ సోమయ్య స్వాగతోపన్యాస అనంతరం పురపాలక సంఘాధ్యక్షులు శ్రీ కేశవరావు గుప్త ప్రారంభోపన్యాసమిస్తూ వైశ్యులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని, సంఘము కులోద్ధరణకుగాక ఐకమత్యముతో జాతి ఉద్ధరణకు కృషి చేయాలని, రాజకీయ రంగములో గూడ వైశ్యులు వెనకబడరాదని, పారిశ్రామిక రంగములో ప్రభుత్వ సహాయమును పొంది ముందడుగు వేయాలని కోరారు.

శ్రీ కృష్ణయ్య శెట్టి తమ అధ్యక్షోపన్యాసంలో వైశ్యులు ఐకమత్యముతో అభివృద్ధి పథంలో పురోగమించాలని హితవు చెప్పారు.

శ్రీయుతులు పార్థి రాములు గుప్త, చింతకుంట ధర్మరాజ్ గుప్త, గాదె గంగారాంగుప్త కూడ యీ సమావేశంలో ఉపన్యసించారు. శ్రీ కె. సి. గుప్త, శ్రీ ముక్క చంద్రశేఖర్ గుప్త జిల్లా వైశ్య సంఘ కార్యక్రమములను వివరించిరి. సంఘ కార్యదర్శి వందన సమర్పణతో కార్యక్రమము ముగిసినది. అతర్వాత నూతన వైశ్య ఉన్నత పాఠశాల బాల బాలికలు వినోద ప్రదర్శన లిచ్చారు (మా. వి.)

అమృతసర్ కు మాస్టరు తారాసింగ్ రాక

అమృతసర్, జనవరి 5

ధర్మశాల జైలునుండి విడుదల చేయబడిన మాస్టరు తారాసింగ్ ఇక్కడికి వచ్చారు.

ఇక్కడికి వచ్చిన వెంటనే స్వర్ణ దేవాలయములో నిరశన దీక్షను సాగిస్తున్న సంత్ ఫతేసింగ్‌ను కలసి మాట్లాడారు.

బేసిక్ శిక్షణ ప్రత్యేక సంఘం జనవరి 19న వార్ధాకు వెళ్లగలదు. వారు సేవాగ్రామం కూడ దర్శించి జనవరి 22న ఢిల్లీ వెళ్ళి 27న తిరిగినగరమునకు చేరుకోగలరు.

దేవాలయ విగ్రహాల ధ్వంసం

హైద్రాబాద్, జనవరి 5

కరీంనగర్ జిల్లాలోని గుంపుల గ్రామానికి సమీప రామభద్రస్వామి దేవాలయంలోని విగ్రహాలన్నింటిని యీమధ్య గుర్తితెలియని వారు పగుగొట్టి అపహరించారని తెలుస్తున్నది.

ఈ దేవాలయముఊరికానుకొనిఉన్న మానేరునది మధ్యనిర్మించబడివున్నది.

8 వ సంయుక్త వారము

ఋణానుబంధం

తా: అంజలి, నాగేశ్వరరావు, రేలంగి, గిరిజ. గుమ్మడి, సూర్యకాంతం.

కమల్ ప్యారడైజ్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియుమార్కండేయ- వరంగల్
మోహన్- నిజామాబాద్
—ఈస్టుఇండియా విడుదల.
Trupix.

వెండి, బంగారు ధరలు

సముదాయల రాఘవులగారి-చంద్రయ్య సిద్దంబర్ బజారు, ఫోన్ నెం. 4989.

హైద్రాబాద్, జనవరి 5

బంగారం	184 75
అశోక్ చిపులు	185-00
సవరన్	90-00
వెండి తు 100	227-5
టిల్లర్ తు 1 కి	2-31

13 వ వారము
రిపబ్లిక్ ఫిలిమ్స్
కోహినూర్
తా॥ దిలీప్‌కుమార్, మీనాకుమారి జీవన్.
అశోక్ హైద్రాబాద్
అజంతా సికింద్రాబాద్
ఆటలు: 3-15, 6-15, 9-45 గం॥
భగవాన్‌దాస్ లక్ష్మీచంద్-సికింద్రాబాద్ చే విడుదల.

23 వ వారము
కె. ఆసిఫ్స్ **మొగల్-ఎ-ఆజం**
సంగీతం: నౌషాద్.

ప్యాలెస్ హైద్రాబాదు
ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-15 మరియు 9-45 గం॥
మరియు బొరంగాబాద్, నాందేడ్, జాల్నా, లాతూర్, నిజామాబాద్, గుల్బర్గా, యస్.చూర్.
(Bahar) —కె మినీ విడుదల.

10 వ సంయుక్త వారము
శ్రావ్యమైన పాటలతో నిండిన మహత్తర చిత్రము.
ఈగల్ ఫిలిమ్సు: **సింగపూర్**
తా: పద్మిణిపూర్, పద్మిని, మెరియామన్నెడె, కె. ఎన్. సింగ్.
రాయల్ అలంకార్
హైద్రాబాదు సికింద్రాబాదు
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 గం॥
(Trupix)

4 వ సంయుక్త వారము
నూతన సంవత్సరమునకు అత్యుత్తమ వినోదముతోసంగు అద్భుతచిత్రం.
సంగీతా వారి
మామకు తగ్గ అల్లుడు
తా: సావిత్రి, రేలంగి, రంగారావు, గిరిజ, పుష్పవల్లి, రమణాచలం, సి. ఎస్. ఆర్., బాలకృష్ణ, సరోజ.
సాగర్ మనోహర్
హైద్రాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30 గం॥
మరియు లక్ష్మీ- వరంగల్
(Trupix) —విజయ విడుదల.

6వ సంయుక్త వారము
ప్రగతి ఆర్టు ప్రొడక్షన్సు:
మాబాబు
(తెలుగు)
తా॥ నాగేశ్వరరావు, సావిత్రి, రేలంగి, గుమ్మడి, రమణారెడ్డి, ఎమ్. ఎన్. రాజం, హనీఖరాని, రాగిణి, లైలాలతీఫ్.

★
ప్రభాత్ రాజేశ్వర్ రామా
హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.
ఆటలు: 2-45, 6-00, 9-30 గం॥
(Nima) —శ్రీ నేషనల్ ఆర్ట్ పిక్చర్స్ రిలీజ్.

కివు రాష్ట్రములో మొబుటు సైనికుల పట్టుబడి

మూడు విమానాలతోసహా లుముంబా అనుకూలురుల వశం

లియోపాల్డువిల్లి, జనవరి 5

కివు రాష్ట్రములోని గోమా కిండు విమానాశ్రయాలలో మూడు విమానములందు దిగిన కల్నల్ మొబుటు సైనికులను లుముంబా అనుకూలదళాలు పట్టుకున్నవి. ఈ విమానాలను గూడా లుముంబా సైనికులు వశపరచుకున్నారు.

సమితి ధర్మకర్తృత్వ ప్రాంతమగు కొండా ఉరుండిని మొబుటు సైనికులు కివు రాష్ట్రముపై దాడిచేయుటకు వినియోగించుకొన నివ్వరాదని సమితి ప్రధాన కార్యదర్శి డాగ్ హామర్ షెల్డు హెచ్చరించిన మీదట 50 మంది మొబుటు సైనికుల బెల్జియం అధికారులు నిరాయుధము చేశారట. దీనివల్ల కల్నల్ మొబుటు తమ సైనికుల నేరుగా కివు రాష్ట్రంలోని విమానాశ్రయాలలోనే దింపుటకు సాహసించాడు. కివు రాష్ట్రాన్ని కల్నల్ మొబుటు వశపరచుకోజాలనందువల్ల ప్రసిడెంట్ కసవుబు పరిస్థితి బలహీనమవుతున్నది. కాసవుబు పార్లమెంట్‌ను సమావేశ పరచనని అంటున్నాడు.

జిల్లాపరిషత్తు పంచాయత్ సమితుల ద్వారా అభివృద్ధి

ప్రస్తుత పరిస్థితి ఆశయాలకు అనుగుణంగా లేదని శ్రీ శేషాద్రి

కర్నూలు, జనవరి 5

కర్నూలు జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఆర్. వి శేషాద్రి జిల్లా పరిషత్తు పంచాయతీ సమితులలో జరుగుచున్న అభివృద్ధి పథకాల సమీక్షిస్తూ ఇలా తెలుపుతున్నారు.

"పంచాయతీల పరిపాలన వికేంద్రీకరణవల్ల గ్రామా అభివృద్ధితోపాటు, ఆర్థికాభివృద్ధి జరుగుతుందనే ఆశయముతో ఆంధ్రప్రదేశ్‌లో ఆరంభించారు. ఈవికేంద్రీకరణ ఉద్యమం వ్యక్తిగత విద్వేషాలకు స్పర్ధలకు దూరంగా వుండాలి. అయితే శాసనసభ మొదలుకొని పంచాయతీ సమితి వరకు ముఠాలుగా, వర్గాలుగాతయారయి తమకు కావలసినవారి నేనభ్యులుగాను, ప్రత్యేక సంఘాలు, ఆగామాల అవసరాలను చేసుకోవడమే వారి ఆశయమైనది. దానివల్ల ప్రజలు ఈపరిపాలన ఆశయాలను అపార్థంచేసుకొంటున్నారు.

కేవలం పత్రికా ప్రకటనలద్వారా కార్యక్రమాల అంచనాలు,ఆశయాలు ప్రకటించడముకంటె ఆచరణలో ప్రవేశపెట్టాలి. అయితే కొన్ని పంచాయతీ సమితులు పాఠశాలలు, రహదారులు, ఆసుపత్రులు, బావులు, పాకీ దొడ్లు నిర్మించినారేగానా,పాఠశాలలో ఉపాధ్యాయులు, ఆసుపత్రులలో డాక్టర్లు వుండరు. ఇక రహదారులు తాత్కాలికంగా వుంటాయి. పాకీ దొడ్లు పనికిరానిదోట నిర్మించారు దీనివల్ల కంటాక్టర్లు బాగుపడ్డారు. గ్రామాలకు, ప్రజలకు కావలసిన పనులుగాని ప్రభుత్వ ఆశయాలను అమలుపరచడముగాని జరగడంలేదు. అన్నిటికంటె ముఖ్యంగా సమితులు సమావేశాలు, అధ్యక్షుని పర్యటనలు, సమితి ఉద్యోగస్తుల వేతనాల ఖర్చులు మేలాలు ప్రారంభోత్సవాలు, వినోద ప్రదర్శనాల ఖర్చులు ఎక్కువగా వున్నాయి కాని, కావలసిన కార్యక్రమాలు క్రమంగా జరుగడంలేదు.

కాబట్టి ప్రభుత్వము సమితి ఉద్యోగస్తులు నిష్పాక్షిక వైఖరితో అభివృద్ధి పథకాలను అమలుపరుచాలని మరియు ప్రజలతో అన్యోన్యంగా వుండాలని ఉత్తర్వు పంపిస్తూ రైతులకు ఎరువులు ఋణాలు, సబ్సిడీలు దండోరమూలకముగా ప్రతి గ్రామంలో తెల్పేలాగా చూడాలి. కేవలం సమితి సభ్యులకే తెల్పడము సముచితముకాదు.

బి. పి. కొయిరాలా నిరశనదీక్ష సంకల్పం

భాట్మాండు, జనవరి 5

పదవీభ్రష్టం చేయబడిన ప్రస్తుత నిర్బంధములోగల నేపాల్ ప్రధాని బి. పి. కొయిరాలా తనను తనమంత్రివర్గ సహచరుల పక్రమముగా చూడక విచారణ జరుపక పోయినచో తాము నిరశన దీక్షను ప్రారంభించగలమని హెచ్చరిక చేశారు.

పరమాణుశక్తి రంగంలో అద్భుత విజయాలు

(మూడో పేజి తరువాయి)

పరిశోధనలు సాగించటానికి ఈ సెంచరీ క్యాంపు అవకాశంకలిస్తున్నది. ఇక్కడి అణుశక్తియంత్రం 1500 కిలోవాట్ల విద్యుచ్ఛక్తి, అవిరి జనించేస్తున్నది. మామూలు బాటికంటే చౌకగా పని చేస్తున్న యంత్రం ఇదొక్కటే. 50 పౌనుల యురేనియంతో ఇది 330 రోజులూ పనిచేస్తుంది. ఇంత విద్యుచ్ఛక్తిని ఇవ్వగల డీసెల్ యంత్రం పని చేయటానికి 10 00 00 గ్యాలన్ల ఇంధనం కావాలి. ఇంత మొత్తం డీసెల్ నూనెను ఉత్తరధ్రువం దగ్గరికి విమానాల్లో చేరవేయటం బహు వ్యయ ప్రయాసతో కూడినపని.

కొత్త అణుశక్తి చోదిత నౌకలు: అమెరికా నౌకాదళం,నిర్మించిన అణుశక్తిచోదిత జలాంతర్గామి "ట్రిటాన్" జలగర్భంలో ప్రపంచ యాత్ర చేసింది. 45 పళ్ళనాడు ఫెరిసెండ్డు మెగలాన్ పోయినమార్గానే చాలవరకు దీని ప్రయాణం సాగింది. 6 రోజులప్రయాణంచేసిన ఈనౌక మొత్తం 83 రోజులు నీటిఅడుగునే ఉన్నది రెండుసార్లు మాత్రమే నీటిపైకి తేలింది. ఒకసారి జబ్బుచేసిన ఒకవానికిని వేరే నౌకలో చేర్చటానికి, మరొకసారి కాండిజ్ (స్పెయిన్)లో మెగలాన్ స్మారక చిహ్నానికి జోహార్లు అర్పించటానికి వచ్చింది. అదైనా పూర్తిగా పైకి రాలేదు. గోపురంవలెఉండే దాని కానింగ్‌టవ్‌మాత్రమే నీటిపైన కనిపించింది.

"సీడ్రాగన్"అనే మరొక అమెరికన్ అణుశక్తి చోదిత జలాంతర్గామి అట్లాంటిక్ మహాసముద్రంలో నుంచి పసిఫిక్ మహాసముద్రంలోనికి మంచుగప్పిఉన్న కెనాడియన్ ఆర్కిపిలాగో గుండా పయనించింది. ఉత్తర అమెరికా ఖండానికి, ఉత్తరధ్రువానికిమధ్య గల 850మైళ్ళదూరం ఈజలాంతర్గామి 6రోజుల్లో పయనించింది. అదివరకు పరిశోధకులు మరింత చుట్టుమార్గాన వెళ్ళేవారు ఈమార్గానికి దక్షిణం, మరింత కఠినమైన మార్గాన వారు పయనించారు.

అమెరికా మొదటి అణుశక్తిచోదిత విమాన వాహక నౌక, 1960 లో జలప్రవేశం చేసింది. 1100 అడుగుల పొడవు, 83,350 టన్నుల వాహకశక్తి, గల ఈ నౌక పేరు "ఎంటర్‌ప్రైజు" దీనిఇంజన్‌లో ఎనిమిది అణుశక్తి ఉత్పాదక యంత్రాలు అమర్చబడినవి. ఈ ఇంజన్‌లో మళ్ళీ ఇంధనం నింపేపని లేకుండా ప్రపంచం చుట్టు 20 సార్లు ప్రయాణం చేసి రావచ్చు. 1961 చివరకు ఈ విమాన వాహక నౌక పనిలో ప్రవేశించ వచ్చును.

అణుశక్తితో పని చేసే రసాయనిక యంత్రం: డెలావేర్ రాష్ట్రములో విల్మింగ్టన్‌లో ఉన్న హెర్క్యులస్ పౌడర్ కంపెనీ రసాయనిక పదార్థాల ఉత్పత్తి చేయటానికి పనికి వచ్చే రియాక్టర్ (అణుశక్తి యంత్రం) ఒకదాన్ని రూపొందించింది. చౌకగా పనిచేయటంలో రసాయనికపదార్థాలు తయారు చేసే మామూలు యంత్రాలలో ఇది పోటీ చేయగలదని ఈ కంపెనీ వారంటున్నారు. మెథినాల్ ఉపయోగించి 65 శాతం ఎతిలిన్ గ్లయికాల్ తయారు చేయవచ్చని పరీక్షల వల్ల తేలింది. దీనిలో అణువిచ్ఛేదానికి బదులు అణు సంయోజనపద్ధతి ఉపయోగించ బడింది

అపూర్వమైన ఇంజను: అణుశక్తి ఉత్పత్తి మరొక రకమైన పద్ధతిని అమెరికన్ అణుశక్తి కమిషన్ ప్రకటించింది. దీని ప్రకారం రేడియోధార్మిక కోబాల్టు- 60 నుంచి రేడియేషన్ ప్రసరించి అణుశక్తిని తయారు చేయవచ్చును. రసాయనిక పద్ధతులలో సాధ్యం కాని కొత్త రకం ప్లాస్టిక్‌ను పరిశోధకులు సృష్టించారు. మంచి, వెలియని రంగులు జిగురు అంటుకొనే ఉపరితలం గల ప్లాస్టిక్ ఇది. చాలరసాయనాలు దీనిని తినివేయలేవట.

ఇతర శాస్త్ర విజయాలు: కివి అనే ధారావాహిక ప్రయోగ రియాక్టర్ల ద్వారా అణుశక్తితో పనిచేసే రాకెట్ల సాధ్యాసాధ్యాలను పరిశీలించటం జరిగింది. లెక్కలు లేని ఒక న్యూజీలాండు పక్షి పేరు మీదగా వీటికి కివి అని పేరు పెట్టారు. వీటిని ప్రయోగానికని మాత్రమే తయారు చేశారు. అణు రాకెట్లు నడపడానికి దగ్గిన ఉదజని పనికి వస్తుందేమో చూడటం వంటి కొన్ని సిద్ధాంతాల పరిశీలనకు వీటిని ఉపయోగిస్తున్నారు.

అమెరికా అణుశక్తి కమిషన్ తాలూకు ఆర్గాన్ ఆస్పత్రిలో కాన్సర్ రోగులకు 6 కోట్ల ఎలెక్ట్రాన్ - వోల్టు పాల్టికల్ యాక్సిలరేటర్‌తో చికిత్స చేస్తున్నారు. ఈ యంత్రం కాన్సర్ సోకిన ధాతువులలోకి ఎలెక్ట్రాన్లను చాల ఖచ్చితంగాను, చాల బలంగాను చిమ్ముతుంది. ఈ యాక్సిలరేటర్‌ను ఇంకా ఇతర పరిశోధనలకు కూడా వాడుతున్నారు మికాగో యూనివర్సిటీ దీనిని నిర్వహిస్తున్నది.

వెస్టింగ్ హవుస్ ఎలెక్ట్రిక్ కార్పొరేషన్ సంస్థవారు అణు రియాక్టర్‌లోనే ఉష్ణాన్ని నరాసరి విద్యుచ్ఛక్తిగా మార్చగలిగారు.

లావోస్ పరిస్థితి ప్రపంచానికే పీడగా మారవచ్చు

అగ్ర రాజ్యాలు తమ జోక్యాన్ని మానుకోవాలని కాంగ్రెసు కార్యవర్గం విజ్ఞప్తి

సర్దార్‌నగర్, జనవరి 5

లావోస్ అంతర్యుద్ధంలో ఆయుధాల రూపంలో విదేశీ రాజ్యాలు ఇస్తున్న సహాయం ఇతర రూపాలలో నికి గూడా ఆసియాకే గాక ప్రపంచానికే పెద్ద పీడగా పరిణమించగల అవకాశం గలదని కాంగ్రెస్ కార్యవర్గం తన ఆందోళనను వ్యక్తం చేసినది.

కమ్యూనిస్టులులావోస్ లోకిచొచ్చుకొని వస్తున్నారన్న నెపముతో సీటో రాజ్యాలు జోక్యం కల్పించుకునే ప్రమాదం కలదని అంతర్జాతీయ పరిస్థితిపై తీర్మానాన్ని కాంగ్రెస్ కార్యవర్గం పరిశీలిస్తున్నప్పుడు ప్రధాని నెహ్రూ తెలిపారు.

ఈ తీర్మానం ప్రతి ఈ ఉదయము విడుదల చేయబడింది లావోస్ లో ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని అగ్ర రాజ్యాల జోక్యం కల్పించుకొని పరిస్థితిని విషమింప చేయవద్దని దీనిలో అభ్యర్థింప బడినది.

దేశములో రోడ్లనిర్మాణం

పెరుగుతున్నరవాణా అవసరాలకు అనుగుణముగా జరుగాలని సూచన

భోపాల్, జనవరి 5

ఇండియన్ రోడ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ హెచ్. వి. సిస్సా మనదేశములో రోడ్లనిర్మాణ ప్రగతి మందకొడిగా ఉన్నదని పెరుగుతున్న రవాణా అవసరాలకు అనుగుణంగా లేదని నేడు పేర్కొన్నారు రోడ్ల నిర్మాణాన్ని త్వరితగతి సాధించాలని అప్పుడే దేశ పారిశ్రామిక ప్రగతికి శీఘ్రముగా జరుగగలదని వీరన్నారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ హెచ్.వి. పటాస్కర్ ప్రారంభోత్సవము చేసిన ఇండియన్‌రోడ్ కాంగ్రెసు 25వ సభలకు శ్రీసిస్సా అధ్యక్షత వహించారు. వీరికి అన్ని రాష్ట్రాలనుండి ప్రతినిధులు చీఫ్ ఇంజనీర్లు హాజరయినారు.

భారతదేశపు విదేశ వ్యాపారం

కలకత్తా, జనవరి 5

1960 నవంబరులో భారతదేశము భూమార్గాన, వాయుమార్గాన, సముద్రమార్గాన జరిపిన విదేశ వ్యాపారం తాత్కాలిక వివరాలను అందినంతవరకూ వాణిజ్య సమాచార, గణాంక శాఖ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది ఆ వివరాలివి:

ఎగుమతులు రు. 60,76 లక్షలు.
తిరిగి ఎగుమతులు రు 1,24 లక్షలు.
దిగుమతులు రు. 68.71 లక్షలు.
వ్యాపార శేషం రు. 6.71 లక్షలు.

టిబెట్, సిక్కిం, భూటాన్‌లతో జరిపిన వ్యాపారం వివరాలూ, అండమాన్, నికోబార్ దీవులూ, లక్షదీవులూ, మినికాయ్, అమీన్ దీవులకు సంబంధించినవ్యాపారము వివరాలూ ఇందులోచేరలేదు.

సైనిక వైద్యదళంలో శాశ్వత రెగ్యులరు కమిషన్‌లు

న్యూఢిల్లీ, జనవరి 5

సైనిక వైద్య దళంలో శాశ్వత రెగ్యులరు కమిషన్‌లకు పౌర వైద్యులను ఎంచుకొనే నిమిత్తం 1961 సంవత్సరపు సైనిక వైద్య దళ పరీక్షను యూనియను పబ్లిక్ సర్వీసుకమిషను ఈఏడు జులైలో జరుపనున్నట్లు నిన్న నౌకపత్రికాప్రకటనలో వెల్లడించబడింది. అడవైద్యులుకూడా ఇందుకు దరఖాస్తులుపెట్టుకోవచ్చును. మొత్తం సుమారు 28 కమిషన్‌లు ఇవ్వడము జరుగుతుంది. పరీక్షకు సంబంధించిన వివరాలు దరిమిలాను వెల్లడించ బడతాయి

"వైద్యశ్రీ" తెలుగు మాసిక

విజయవాడ, జన 5

ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి ఆధ్వర్యమున "వైద్యశ్రీ" అను తెలుగుమాసిక త్వరలోనే ఆరంభించబడగలదు. ఈ పత్రికకు ఆంధ్రప్రదేశ్ ఆయుర్వేద మహామండలి కార్యదర్శి డా॥ ప్రకాశచంద్ర శతపథి సంపాదకత్వం వహిస్తారు.

శ్రీతయాబ్జీ

విదేశాంగమంత్రాంగంలో ప్రత్యేక కార్యదర్శిగా పదవీ స్వీకారం

కొత్తఢిల్లి, జనవరి 5

ఇప్పటివరకు పశ్చిమ జర్మనీలో భారత దౌత్య ప్రతినిధిగా పనిచేసిన వి. ఎస్. హెచ్.వి. తయాబ్జి భారత విదేశాంగ వ్యవహారాల మంత్రాంగములో ప్రత్యేక కార్యదర్శిగా పదవిని స్వీకరించారు.

మూడవ ప్రణాళికలో ఆహారోత్పత్తి

వ్యయం రూ. 1075 కోట్లకు హెచ్చింప నిర్ణయం

కొత్తఢిల్లీ, జనవరి 5

మూడవ ప్రణాళికలో ఆహారోత్పత్తి స్కీములకై పెట్టుకున్న ఖర్చు మొత్తము రు. 1025 కోట్లు రు. 1075 కోట్లకు హెచ్చింపబడే అవకాశము కలదు.

రాష్ట్రాలు ఆహారోత్పత్తిని పెంచుటకుగాను ఎక్కువ డబ్బును ఖర్చు చేయ సంసిద్ధతను కనబరచినందున ప్లానింగ్ కమిషన్ ఈ హెచ్చింపునకు సంకల్పించినది.

సర్దార్‌నగరులో జేబుదొంగలు

పోలీసులచే పదిమంది అరెస్టు

సర్దార్‌నగర్, జనవరి 5

సర్దార్ నగర్ చుట్టుపట్ల దాదాపు పదిమందిని పోలీసులు అరెస్టుచేశారు. జేబుకత్తిరింపు చిల్లర నేరాలు దొంగతనాల సందర్భంగా వీరు అరెస్టుచేయబడినారని తెలుస్తున్నది. దొంగతనాల నివారణకు గాను కాంగ్రెస్ డెలిగేట్ల క్యాంపులచుట్టు సేవాదళ వాలంటీర్ల కావలా ఉంచబడినది.

బర్మా - చైనా సరిహద్దు ఒప్పందం

రంగూన్, జనవరి 5

చైనాప్రధాని చౌ ఎన్ లే బర్మా ప్రధాని యును బర్మాచైనా సరిహద్దు ఒప్పందపు ధ్రువీకరణ పత్రాల నేడు పరస్పరం అందచేసుకున్నారు. ఈ పత్రాలు అందచేసుకోనబడేముందుగా చౌ ఎన్ లేకు ఒకవిరుదు ఇవ్వబడినది.

గుంటూరులో ఆయుర్వేద మహామండలి వార్షిక మహాసభ

గుంటూరు, జనవరి 5

ఆయుర్వేద మహామండలి గుంటూరుజిల్లా, బాపట్ల తాలూకా శాఖల సంయుక్త వార్షిక మహాసభ అన్నవరపు వారి విద్యాభివర్ధిని బాలికా పాఠశాలా భవనమునందు ఈ నెల 8 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం గం. 12-15 లకు శ్రీ డాక్టరు డి. వి. ఎ. ఆచార్య బి.ఎ.జి.సి ఐ.ఎం. గారి అధ్యక్షతను జరుగునని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాయుర్వేద సలహాదారులు, ఆయుర్వేదాచార్య పండిత వి.టి.వి రామానుజస్వామిగారు సభా ప్రారంభం గావింతురు. కావున వైద్య సోదరులు, అభిమానులెల్లరు సభకు విచ్చేసి జయప్రదము గావించవలెనని కార్యదర్శులు ఒక పత్రికటనలో కోరారు.

మంత్రుల పర్యటన

హైదరాబాదు, జన 5

రాష్ట్ర అంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ మందుముల నరసింగరావు యీనెలన్న నేలకొండపల్లి దేవరకొండగ్రామాలకువెళ్ళి 9వ తేదీన రాజధానికి తిరిగివస్తారు.

ఖాది, గ్రామోద్యోగ సంస

వివిధ సంస్థలకు దాదాపు రు. 57 లక్షల సహాయం

హైదరాబాదు, జనవరి 5

ఆంధ్రప్రదేశ్ ఖాది, గ్రామోద్యోగ సంస్థకు 1959-60 ఖర్చుల నిమిత్తమై రు. 59 80,065 లభించినవి. వివిధ సంస్థలకు అప్పుల, విరాళాల రూపములో పై సంస్థ రు 56,59,599 ఖర్చు చేసినది.

– మయంలో ఖాది, గ్రామోద్యోగ సంస్థ మిగిలియున్న పనులన్నిటిని పూర్తిచేసుకొని 1956-57, 1957-58 సంవత్సరముల ఆడిట్ లెక్కలకు గూడ అంతిమ రూపమిచ్చినట్లు తెలియుచున్నది.

పై సంవత్సరములోనే యీ సంస్థ గుంటూరు, చిత్తూరులందు రెండు తేనె టీగల కేంద్రాలను ప్రారంభించింది. ఈ కేంద్రాలలో వెయ్యి తేనెపట్టుల నభివృద్ధి చేయుటకు వీలుగలదట ఒక్కొక్క కేంద్రములో సాలీనా 50 వేల పౌండ్ల తేనెఉత్పత్తిచేయబడునని దానివలన ఒక లక్ష రూపాయల ఆదాయము ఉండగలదని అంచనా వేయబడింది.

తేనెటీగలు

తిరుపతిలో మోసాలు

అయ్యా!

దేశపు నానామూలలనుండి భక్తులు ఆపత్కాలపుమ్రొక్కులను తీర్చుకొనుటకయి "తిరుపతి" వస్తారు. వారితో పాటు భగవంతునిపేరు చెప్పుకొని యాత్రికుల పొట్టలుగొట్టే మోసగాళ్ళుకూడా అక్కడ ప్రత్యక్షమవుతున్నారు ఈరోజుల్లో.

తిరుపతిలో ప్రైవేటుదిగాను. దిగువ తిరుపతిలో బస్సు సత్రము ఎదురుగనే వడ్డెకాసులమ్మే మోసగాళ్ల దుకాణాలున్నాయి. నేను ప్రైవేటు దిగగనే వాళ్ళు నాకెదురయి నాకాప్త బంధువులులాగవచ్చి మీకు బస్సుసత్రము చూపిస్తామురండని ఆహ్వానించారు. వాళ్ళమాటలువినగానేపిలువకుండగనే సహాయముచేసే భక్తులు న్నారనుకున్నాను. కాని వాళ్ళు నాకు కొద్ది దూరములోనే బ్రేక్ వేశారు.అయ్యా మీ మేలుగోరి చెప్పుచున్నాము. పైకి (కొండమీదికి) వెళ్లినట్లయితే అక్కడను 25 ఖర్చుపెడితేగాని మీకు వడ్డీకాసులు దొరకవు. యిచ్చట యితే మీకు చాలా చౌకగా యిస్తారు మరియు ఈవడ్డీకాసులు లేనిదే దైవదర్శనము జరుగదు అని అనేక విధముల మోసపు మాటలతో నమ్మించి అమాయికప్రజలచే 0-4-0 విలువచేసే వడ్డీకాసులను రూ. 6 మొదలుకొని రు. 20/- వర్కు దౌర్జన్యంగా వసూలుచేసుకొనుటయే గాక భక్తులవలె నటిస్తూ అమాయికులచే ఆడబ్బు గుంజుకొని గోవిందా అని పలికిస్తూయున్నారు.

పై మోసాలకు గురియైనవారు: (1) కె. సుబ్బారావు, పొద్దుటూరు: (2) యు. రామచంద్రరావు రంపయెర్రంపాలెం, రాజమండ్రి. (3) ఎ. శ్రీరామమూర్తి, ఇన్నీసుపేట. 4. అళ్ళ నారాయణ విజయవాడ మరియింకా కొన్ని కుటుంబాలు.

ప్రభుత్వము వెంటనే తగు చర్య తీసుకొని అమాయికప్రజలను రక్షించి వారికి తగునదుపాయములు కల్గించగలరని ప్రార్థిస్తున్నాను.

ఇట్లు
కె. అప్పలరెడ్డి,
ఆర్. ఎమ్. ఎస్. సార్టరు,
జాజీపేట.

గద్వాల తాలూకా వెనుకబడిన తెగల సదస్సు

గద్వాల్, జనవరి 5

గతవారము యిచట హరిజనులు, ఇతర వెనుకబడినతెగలవి సదస్సునకు రాష్ట్ర ఆర్థికమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

హరిజనులు, యితర వెనుకబడిన తెగల సంక్షేమమునకు రాజ్యాంగముచే హామీయుంది. కాని ప్రజలు తమ బాగునకు అనుష్ఠులుగానున్నచో వారిని బలవంత పెట్టుటవలన లాభముండదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

ప్రభుత్వము వెనుకబడినవారి అభివృద్ధికయి పెక్కుచర్యలను తీసుకొంటుచున్నదని; అధికార వికేంద్రీకరణము వలన ప్రజలు అభివృద్ధి పథంలో పురోగమించుటకు మంచి సౌకర్యము కలిగదని తెలిపారు.

ఏ. పి. సి. సి. కార్యదర్శి శ్రీ వి. బి. రాజు భూసంస్కరణల గూర్చి ఉపన్యసిస్తూ 1961 అంతము వరకు భూమి వ్యర్థముగా పోకుండా చర్యలు తీసికోబడగలవని చెప్పారు.

శ్రీ పాగవుల్లా రెడ్డి సభికులనాహ్వానిస్తూ తాలూకాలందలి అడవికయి ప్రత్యేకించబడిన 15,000 ఎకరముల భూమిని రైతులకు యివ్వవచ్చని అలి వ్యవసాయమునకయి రాళ్ళోలి బండ మళ్ళింపు కాలువ నీరు లభ్యం కాగలదని చెప్పారు.

విద్యార్థులకు నైతిక, ఆధ్యాత్మిక సాహిత్యం

న్యూఢిల్లీ, జన 5

విద్యార్థులలో నైతిక, ఆధ్యాత్మిక విలువలను పెంపొందించడానికి ప్రాథమికస్థాయినుంచి విశ్వవిద్యాలయ స్థాయివరకూ విద్యాసంస్థలలోఉపయోగార్థం తగుసాహిత్యాన్ని తయారు చేయించవలసిందని కేంద్ర విద్యామంత్రిత్వశాఖ ధార్మిక, నైతికవిద్యా బోధన సంఘాన్ని కోరిందని కేంద్ర విద్యా మంత్రిత్వశాఖ యీవారాంతపత్రికా ప్రకటనలో తెలియజేసింది.

ఇందుకు తమపుస్తకాలను పరిశీలనకు పంపదలుచుకున్న ప్రచురణకర్తలూ, సంస్థలూ, వ్యక్తులూ వాటి తాలూకు నమూనాప్రతులను కేంద్ర విద్యామంత్రిత్వశాఖకు పంపవలసిందని యీసంఘం కోరుతోంది.

1961 జనవరి 15వ తేదీలోగా అందేట్లు ఈ చిరునామాకు నమూనా ప్రతులు పంపాలి "శ్రీ ఎం.పి. సైన్, భారత ప్రభుత్వ విద్యామంత్రిత్వశాఖ సహాయ సలహాదారు, 69 నెంబరు రూము, ఎం. బ్లాకు, న్యూఢిల్లీ.

"రాజకీయ బాధితుడు" పునః నిర్వచింప బడాలి

నల్గొండజిల్లా రాజకీయబాధితుల రాయబారవర్గం విజ్ఞప్తి

నల్గొండ, జన 5

నల్గొండజిల్లా రాజకీయబాధితుల రాయబారవర్గ మొకటి కార్మికమంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డిని, ఎ. పి. సి. సి కార్యదర్శి శ్రీ వి. బి. రాజును కలిసి తమ యిబ్బందులను తెలియజేయు నివేదిక నొకటి సమర్పించింది.

రాజకీయబాధితులకు భూములను ప్రత్యేకించు నిర్ణయము హర్షణీయమే కానియీసౌకర్యమును వినియోగించుకొనుటలో రాజకీయబాధితులకు పెక్కు యిబ్బందులు కల్పించబడుచున్నాయని, రాజకీయబాధితుడు స్వరాజ్య పోరాటములో పాల్గొన్న వాడేనని నిర్వచింపబడుటచే పోరాట సందర్భమున కారాగారవాస మనుభవించుచున్న వారికి యీసౌకర్యము లభించకుండా పోతుందని, విద్యావిషయంలో సౌకర్యము కలిగించుటకు రాజకీయబాధితుడు 6మాసాల శిక్ష ననుభవించిన వాడుగా నిర్వచింపబడినాడని. అలాచేయుట అర్థరహితమని స్వాతంత్ర్య పోరాటములో పాల్గొన్న వారందరి ధ్యేయ మొకటేనని అదే దేశస్వాతంత్ర్యమని రాయబారవర్గం సమర్పించినవినివేదికలో పేర్కొనబడినది

"రాజకీయబాధితులు వారనుభవించిన శిక్షనుబట్టి నిర్వచింపబడరాదు అలాగైనచో రాజకీయబాధితుడు శిక్షాధికారి అభిప్రాయానుసారము నిర్వచింపబడినవాడు అవుతాడు. కనుక ప్రభుత్వము వివిధ విషయాలను దృష్టిలోనుంచుకొని రాజకీయ బాధితుల పట్టికను సిద్ధము చేయుట మంచిది" అని నివేదికలో కోరబడింది.

ప్రాజెక్టులు నిర్మింపబడుచున్న జిల్లాలో రాజకీయ బాధితులకు భూమిని ప్రత్యేకించుటకై ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వుల జారీచేయాలని, గైరాన్ కొరకు ప్రత్యేకించ బడినట్టియు, వ్యవసాయ యోగ్యమైనట్టియు బంచరాయి భూమి చాలా అనుమతి లేకుండా సేద్యము చేయువారి చేతులలో యుందని వ్యవసాయ యోగ్యమైన భూమిలో 5 0/0 మాత్రము గైరాన్ క్రింద ప్రత్యేకించి మిగిలిన దానిని రాజకీయ బాధితులకు యివ్వాలని రాయబార వర్గం తమ నివేదికలో అభ్యర్థించినది.

భువనగిరి హాట్స్ యూనియన్

భువనగిరి, జన 5

భువనగిరి నేషనల్ హాట్స్‌యూనియన్ కార్యదర్శి తనసంస్థ తరపున నల్లగొండ జిల్లాపరిషత్ అధ్యక్షునికృతజ్ఞతలు తెలుపుతూఇలాప్రకటించారు;

గత నెల 30 జిల్లా పరిషత్ కార్యాలయములో శ్రీ జి.ఎస్ రెడ్డి అధ్యక్షత జరిగిన స్టాండింగ్‌కమిటీ సమావేశంలో సోషల్ సర్వీసు ఫండు నుంచి 60 వేల రూపాయలు గృహనిర్మాణానికి, వివిధ కాలనీలు నెలకొల్పడానికి వెచ్చించ నిశ్చయించటం గమనార్హం. భువనగిరి న్యూమోడల్ అర్బనకాలనీ నేషనల్ హాట్స్ యూనియన్ అందజేసిన వినతిపత్రాన్ని స్టాండింగ్‌కమిటీ సభ్యులు పరిశీలించి 50 ఇండ్లు నిర్మించుకోడానికి పై మొత్తంనుండి కొంతధనం కేటాయించి ఇతోధికముగా తోడ్పడినందుకు అటు అధికారులకు ఇటు అధ్యక్షునికీ, సభ్యులకూ శ్రమజీవులతరపున కృతజ్ఞతలందజేస్తున్నాను

(స్వవి.)

హిందీ విద్యార్థులకు "పట్టప్రదానం"

కర్నూలు, జన 5

గత సెప్టెంబరు మాసంలో హైదరాబాదు హిందీ ప్రచారసభ నిర్వహించిన పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు విజయ పత్రాలనందచేయడానికి, త్రిందటినెల ఆఖరు వారంలో ఇక్కడ శిబిరంలోని సర్కార్ హైస్కూలులో జరిగిన సభకు శ్రీ ఎం. నారాయణాచారి అధ్యక్షత వహించారు. సభాధ్యక్షులు శ్రీ నారాయణాచారి విద్యార్థులకు విజయ పత్రాలను బహూకరించారు దీనికి ముందు సభలో హిందీ పండితులు శ్రీ ఎ. రామశాస్త్రి,ఎస్. ఎం. మదార్సాహెబ్ ప్రభృతులుచేసిన ప్రసంగాలలో హిందీయొక్క ప్రాముఖ్యాన్ని వివరించి, యీ భాషను శ్రద్ధతో అభ్యసించాలని అభిలషిస్తూ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులను, యువకులను అభినందిస్తూ హిందీకి మహత్తరమైన ఉజ్జ్వల భవిష్యత్తుకలదని. దీనిప్రచారానికందరూ కృషి చేయాలని కోరారు.

వాణిజ్య వాసపాలు

మెసర్స్ కల్వసూర్యనారాయణ సర్వంట్ అండ్ కమీషన్ ఏజంట్
ఉస్మాన్‌గంజ్-హైదరాబాదు
ఫోన్ నెం. 4412

హైదరాబాద్, జనవరి 5
(క్వింటల్ ధరలు)

నానకరాంలు	49-00 52-00
గర్కలు	42-00 44-00
పాలకుర్కులు	47-00 51-00
24 నంబర్లు	62-40 66-00
బంగారుతీగెలు	61-00 66-50
గుజ్జలు	50-00 52-50
గొప్పెలియ్యం	41-00 42-00
కుసుమలియ్యం	58-00 59-00
దొడ్డలియ్యం	49-00 49-00
నెంబర్లు	51-00 54-00
సాంబర్లు	68-50 66-10
కొత్తసాంబర్లు	58-00 57-50
మాకలు	80-00 40-00
వరంగల్ పాం. పా.	72-00 72-50
బన్నిగోధుమలు	54-00 59-00
కున్నులు	55-00 59-50
కందులు పెద్దవి	41-00 48-75
కందులు చిన్నవి	84-75 87-50
మినుములు	44-00 49-20
పెసగలు	46-00 51-50
తెల్లం కొ.	80-50 48-50
పెసర్లు కొ.	45-00 50-50
తెల్లతొన్నులు	48-50 46-40
పచ్చతొన్నులు	88-87 84-50
మిరపకాయలు	120-00 170-00
పసుపు	97-00 108-00
ఉల్లిగడ్డ కొ.	18-00 24-50
చింతకాయండు కొ.	50-00 92-00
నల్ల పులువలు	80-00 80-25
తెల్లనువ్వులు	180-00 144-00
సద్దలు	84-00 40-00
పెద్ద కందిపప్పు	58-00 58-50
చిన్న కందిపప్పు	50-00 51-00
పెసగపప్పు	65-00 66-00
పెసరపప్పు	65-00 66-00
మినుపపప్పు	62-50 64-80
అముదాలు	65-00 66-50
లంకపిండి	41-10 42-90
కలాతిదాన చి॥ 18	77-00 80-00
యెర్రనువ్వులు	125-00 129-50
యెర్ర కొబ్బర్లు	48-50 50-00
అల్లం	80-00 55-00
యెల్లిగడ్డ	80-00 65-00
పల్కునూనె	195-00
ధనియాలు	75.00 94-25
పల్లికాయలు	68-00 68-00
శర్కరతిగోధుమలు	68-00 71.00
లంకపప్పులు	39-00 40-00
యెర్రగోధుమలు	42-00 46 00
పత్తిగింజలు	84-88 85-72